సూర్య 18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సంపుటి 18 | సంచిక 134
గురువారం | 6 మార్చి 2025 | విజయవాడ
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. సప్తమి మ.3.39, రోహిణి తె.4.34, వర్జ్యం రా.8.59 నుంచి 10.30 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 11.01 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

## యుద్ధమే కావాలంటే మేం రెడీ



6 లో

- ట్రంప్ సుంకాలపై చైనా స్పందన
- ఇప్పటికే అమెరికా వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది
- చివరివరకు పోరాడటానికి తాము సిద్ధమేనని చైనా ప్రకటన

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- తగ్గిన క్రూడాయిల్ ధర
- 740 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 254 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 5 శాతానికి పైగా లాభపడ్డ అదానీ పోర్ట్స్ షేర్లు

## వీడియో కాన్ఫరెన్సింగ్‌తో
# ఉద్యోగాల సృష్టి

- 21వ శతాబ్దపు ప్రపంచ అవసరాలు తీర్చేది మనమే
- విద్య, నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ పెట్టుబడి దృష్టి పెట్టాలి
- 2014 నుండి 3 కోట్ల మందికిపైగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చాం
- త్వరలో వెయ్యి ఐటీఐ ఇన్‌స్టిట్యూట్‌లను అప్‌గ్రేడ్ చేస్తున్నం
- పోస్ట్ - బడ్జెట్ వెబ్‌నార్‌లో ప్రధానమంత్రి ప్రసంగం

ప్రజలు, ఆర్థిక వ్యవస్థ మరియు ఆవిష్కరణలలో పెట్టుబడి- ఇది అభివృఎద్ధి చెందిన భారతదేశం యొక్క రోడ్‌మ్యాప్‌ను నిర్వచించే థీమ్. ఈ ఏడాది బడ్జెట్‌లో దీని ప్రభావం చాలా పెద్ద ఎత్తున కనిపిస్తోందన్నారు ప్రధాని మోడీ పోస్ట్-బడ్జెట్ వెబ్‌నార్‌లో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... ఈ బడ్జెట్ భారతదేశ భవిష్యత్తుకు బ్లూప్రింట్‌గా ఉద్భవించింది. పెట్టుబడుల్లో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, ప్రజలు, ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నాం.



6 లో

## ఉగాది నుండి కొత్త
# రేషన్ కార్డులు

- రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారికి గుడ్ న్యూస్
- రేషన్ కార్డు జారీపై అధికారులకు సీఎం దిశా నిర్దేశం
- లేత నీలిరంగులో కొత్త రేషన్ కార్డులు
- నూతన రేషన్ కార్డులకు క్యూఆర్ కోడ్‌లు
- కొనసాగుతున్న రేషన్ కార్డులను సైతం నూతన రేషన్ కార్డు పరిధిలోకి
- రాష్ట్రంలో 80 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చే అవకాశం

రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు.



3 లో

## ప్రభుత్వ స్థలాలు వేలం వేస్తే అడ్డుకుంటాం



3 లో

- ప్రభుత్వ బీసీ కాలేజీ హాస్టల్లకు గురుకుల పాఠశాలలు నిర్మించండి
- రెవెన్యూ మంత్రితో బీసీ సంఘం ప్రతినిధులు


ప్రభుత్వ స్థలాలు గచ్చిబౌలిలో 400 ఎకరాలను అమ్మి 30వేల కోట్లు సేకరించాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే ఇతర చోట్ల కూడా అమ్మి బడ్జెట్ సేకరించాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

## భూమి మీదకు ఎప్పుడొస్తామో తెలియదు

- సునీత విలియమ్స్ సన్సేషనల్ కామెంట్స్
- అంతరిక్ష యాత్రను రాజకీయం చేసేందుకు ట్రంప్, మస్క్ యత్నాలు
- అయినా మాకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ



6 లో



సూర్య వెబ్‌సైట్



సూర్య ఈ - పేపర్

## ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక
# నేరాలపై పీడీ కేసులు

- ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు
- కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ తో భేటీ
- ఏపి బడ్జెట్‌పై పలు విషయాలు చర్చించిన సీఏం
- కేంద్ర మంత్రులకు రాష్ట్ర బడ్జెట్ ప్రతుల అందజేత
- ముఖ్యమంత్రితో పాటు సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇవాళ రెండు కీలక సమావేశాలు జరిగాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు.



2 లో

## ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్‌లో
## ఇండియా x న్యూజిలాండ్



- రెండవ సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై న్యూజిలాండ్ ఘన విజయం
- 362 లక్ష్యచేధనలో తడబడిన సఫారీలు
- డేవిడ్ మిల్లర్ సెంచరీ వృధా
- దుబాయ్ వేదికగా ఫైనల్‌లో భారత్‌తో తలపడనున్న న్యూజిలాండ్

## ఏపీ పర్యాటక రంగంలో
# పెట్టుబడులకు ఆహ్వానం



2 లో

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- పెట్టుబడులు పెట్టించేందుకు విస్తృత ప్రయత్నాలు చేస్తోన్న టీమ్
- ఏపీ పర్యాటక రంగ అవకాశాలపై మంత్రి కందుల దుర్గేష్ వివరణపై వెల్లువెత్తిన ప్రశంసలు

## అంతా ఇంతే!




ఏదో షార్ట్ ఫిలిం అనుకుంటే సీరియల్ సినిమా అయ్యేలా ఉంది

## త్వరలో చేనేత సహకార
# సంఘ ఎన్నికలు




2 లో

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేతన్నకు తీవ్ర అన్యాయం
- చంద్రబాబుతోనే చేనేత రంగం అభివృద్ధి
- గాలికి కొట్టుకొచ్చి గాల్లో కలిసిపోయారు
- జగన్‌పై మంత్రి సవిత సెటైర్

## బీసీ సీఎం అయ్యేంతవరకు
# పోరాటమే

- నా రెక్కల కష్టంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- మోడీ, రేవంత్ ఒకరికొకరు సహకరించుకుంటున్నారు
- బీసీలపై మాత్రమే చర్యలు తీసుకుంటాం అంటే ఇక పోరాటమే
- నన్ను సస్పెండ్ ఎందుకు చేశారో చెప్పాలి
- బీసీలను తొక్కేస్తున్నారు
- సీఎం రేవంత్‌తో చర్చకు సై
- తీన్మార్ మల్లన్న చాలెంజ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్గా తీన్మార్ మల్లన్న హాట్ కామెంట్స్ చేశారు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమన్నారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ తనను సస్పెండ్ చేయించారు అంటూ మల్లన్న కామెంట్స్ చేశారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.



3 లో

## ఎవరు ఎక్కడ ఉండాలో
# నిర్ణయించేది ప్రజలే

- సాక్షి పత్రికలో స్పీకర్‌పై తప్పుడురాతలు బాధాకరం
- శాసనసభలో విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్
- ఇంట్లో చదువుకునే బిడ్డలందరికీ తల్లికి వందనం

చట్టసభలు చూస్తూ పెరిగినవాడ్ని, చిన్నవయసులో చట్టసభలను చూశాను, అప్పట్లో వ్యక్తిగత దూషణలు ఉండేవి కావు, ప్రజలకు ఏమి కావాలో దానిపైనే చర్చలు జరిగేవని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపికి ప్రతిపక్ష హోదా అంశంలో సాక్షి తప్పుడు రాతలపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... చట్టసభల్లో ఇది నాకు రెండో అవకాశం, తొలిసారి శాసనసభకు వచ్చా.



2 లో



# దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పు !

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాట్లాడితే దేవుడు, ప్రజలు ఉన్నారనే జగన్ రెడ్డికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆయన భాషలోనే సమాధానం ఇచ్చారు. దేవుడు తిరస్కరించిన వరాన్ని పూజారి నుంచి ఆశించడం తప్పని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్ష హోదా అంశంపై స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో దేవుళ్లు అయిన ప్రజలు ఇవ్వలేదని దాన్ని పూజారి లాంటి తన వద్ద నుంచి ఎలా ఆశిస్తారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదా కోసం జగన్ చేసిన రచ్చపై స్పీకర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్ష హోదా తమకు దక్కకపోవడంపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. జగన్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. స్పీకర్ సీటుపై దురుద్దేశాన్ని ఆపాదించడం సభ నియమాల ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయనా క్షమించి వదిలేస్తున్నాన్నారు. నిబంధనల ప్రకారం మొత్తం 175 మంది సభ్యులుండగా, 10 శాతం సీట్లు అంటే 18 స్థానాలు ఆ పార్టీ నెగ్గాల్సి ఉంటుందన్నారు. అలా కాని పక్షంలో ప్రతిపక్ష హోదా ఉండదని వైఎస్ జగన్ గతంలో అసెంబ్లీలో చెప్పారని అయ్యన్న పాత్రుడు గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తన వరకు వచ్చేసరికి నిబంధనలు తుంగలో తొక్కి, ప్రతిపక్ష హోదా స్పీకర్ ఇవ్వడం లేదని దుష్ప్రచారం చేస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జగన్ రాసిన లేఖ కూడా దురద్దేశపూర్వకంగానే ఉందన్నారు. గత ఏడాది జూన్ 24న ప్రతిపక్ష హోదా డిమాండ్ చేస్తూ, బెదిరింపులతో జగన్ తనకు లేఖ రాశారని, ఆపై హైకోర్టును సైతం ఆశ్రయించారని స్పీకర్ పేర్కొన్నారు. కోర్టులో సైతం పిటిషన్ విచారణకు తీసుకోవాలా వద్దా స్థితిలో ఉందని కానీ నోటీసులు ఇచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని స్పీకర్ వ్యాఖ్యానించారు. కనీసం వైసీపీ సభ్యులు అయినా సభకు వచ్చి, సమస్యలపై ప్రశ్నించాలని.. తమకు తోచిన సలహాలు, సూచనలు చేయాలని స్పీకర్ పిలుపునిచ్చారు. సభకు వచ్చి హుందాగా వ్యవహరించి తమ నియోజకవర్గం కోసం ప్రశ్నించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## త్వరలో చేనేత సహకార
# సంఘు ఎన్నికలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలో చేనేత రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని, సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వ చేనేత రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బుధవారం ఏపీ శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సవిత సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే చేనేత రంగానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. 2019-24 మధ్య ఎందరో చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని మరెందరో కార్మికులు వలస వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. త్రిఫ్ట్ మ్యాచింగ్ గ్రాంట్ 8 శాతంగా ఉంటే దానిని టీడీపీ ప్రభుత్వం 16 శతానికి పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి రాగాన త్రిఫ్ట్ పథకానికి రూ.5 కోట్లు విడుదల చేశామన్నారు. 2014-19లో రాష్ట్ర విభజన సమయంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులున్నా సీఎం చంద్రబాబునాయుడు త్రిఫ్ట్ పథకానికి రూ.7.15 కోట్లు కేటాయించారన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వం రూ.5 కోట్లు విడుదల చేసింది. ఈ మొత్తంతో 7,129 మంది లబ్ధిదారులకు లబ్ధి కలిగిందన్నారు. పెన్షన్ల రూపంలో రూ.445.17 కోట్లు అందజేత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచారని మంత్రి సవిత గుర్తు చేశారు. 50 ఏళ్లకు చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశామన్నారు. 2024-25లో ఏప్రిల్ నుంచి 92,742 మంది చేనేతలకు రూ.445.17 కోట్లను పెన్షన్ల రూపంలో అందజేశామన్నారు. కొత్తగా 10 క్లస్టర్ల ఏర్పాటు 2014-19లో అప్పటి తమ ప్రభుత్వ హయాంలో రూ.50 కోట్లతో 54 క్లస్టర్లు ఏర్పాటు చేశామని, వాటి ద్వారా 33,619 మంది లబ్ధి పొందారని మంత్రి గుర్తు చేశారు. 2024-25లో రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను ఏర్పాటు చేశామని, వాటి ద్వారా 8 వేల మందికిపైగా లబ్ధిపొందారని తెలిపారు. పెరిగిన చేనేత అమ్మకాలు చేనేతల అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ కట్టుబడి ఉన్నారని మంత్రి సవిత స్పష్టంచేశారు. స్వయంగా సీఎం చంద్రబాబునాయుడు చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభించి, చేనేత వస్త్రాల విక్రయాలు పెరిగేలా చర్యలు తీసుకున్నారన్నారు. 2014-19లో 59 చేనేత ఎగ్జిబిషన్లు నిర్వహించి రూ.53.99 కోట్ల వస్త్రాల విక్రయం జరిగేలా ఆనాటి సీఎం చంద్రబాబునాయుడు చర్యలు తీసుకున్నారన్నారు. 2024-25లో ఏడు ఎగ్జిబిషన్లు నిర్వహించడం ద్వారా రూ.7.32 కోట్ల చేనేత వస్త్రాలు విక్రయాలు జరిపామన్నారు.

## ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక
# నేరాలపై పీడీ కేసులు

- ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు
- కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో భేటీ
- ఏపీ బడ్జెట్‌పై పలు విషయాలు చర్చించిన సిఎం
- కేంద్ర మంత్రులకు రాష్ట్ర బడ్జెట్ ప్రతుల అందజేత
- ముఖ్యమంత్రితో పాటు సమావేశంలో పాల్గొన్న ఆర్థిక మంత్రి పయ్యావుల



ఢిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇవాళ రెండు కీలక సమావేశాలు జరిగాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఏపీకి ఆర్థికంగా మరిన్ని వెసులుబాట్లు కల్పించే అంశంపై నిర్మలా సీతారామన్తో సీఎం, ఆర్థిక మంత్రి చర్చలు జరిపారు. ఇటీవలే ఏపీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ వివరాలను ఆమెకు వివరించారు. క్యాపిటల్ ఎక్స్పెండిచర్ నిధుల కోసం ప్రత్యేకంగా వీజీఎఫ్ స్కీం ప్రవేశపెట్టడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. దేశంలో తొలిసారిగా ఈ తరహా విధానం ఉందన్న చర్చల్లో భాగంగా నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు. వీజీఎఫ్ స్కీంలో భాగంగా కార్పస్ ఫండ్ నిమిత్తం రూ. 2 వేల కోట్లు కేటాయించామని సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల వివరించారు. వివిధ మార్గాల్లో ఇప్పటి వరకు అందించిన సాయంపై నిర్మలా సీతారామన్కు ఏపీ సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇక పైనా ఇదే తరహా సహకారం ఉండాలని.. వీలైనన్ని కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేసేందుకు సిద్దంగా ఉన్నామని, తమకు నిధులు కూడా అదే స్థాయిలో వచ్చేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రిని సీఎం చంద్రబాబు, మంత్రి పయ్యావుల కోరారు. . రాజకీయ పరిణామాల గురించి హోం మంత్రి అమిత్ షాతో చర్చించాం. ఎన్డీయే మున్ముందు ఏవిధంగా ముందుకెళ్లాలనే దానిపై చర్చ జరిగింది. ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ ప్రొవిజన్ బిల్లు గురించి చర్చించాం. భూములకు సంబంధించి కంప్యూటరీకరణలో కొన్ని సమస్యలు వచ్చాయి. గతంలో అధికారులు, నాయకులు కలిసిపోయారు. ప్రైవేటు భూములను బలవంతంగా 22ఏలో చేర్చారు. అటవీ భూములను కూడా ఆక్రమించారు. గుజరాత్లో ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును విజయవంతంగా అమలు చేశారు. ఏపీ శాసనసభ, మండలి ముందుకు ఈ బిల్లు వచ్చింది. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లును త్వరగా ఆమోదించాలని కోరాం. ఈ బిల్లులో పట్టణ, గ్రామీణ భూములు ఉన్నాయి. ల్యాండ్ గ్రాబింగ్ బిల్లు వచ్చాక నేరాలపై పీడీ కేసులు పెడతాం. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ పెద్ద సమస్యగా ఉంది. వీటి నిర్మూలను వ్యవస్థలు ఏర్పాటు చేశాం. గంజాయి కట్టడి చేస్తే ఉపాధితో పాటు ప్రోత్సాహకాలు ఇస్తాం. గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు మరో బిల్లు తీసుకువస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా నిర్మలా సీతారామన్ను కలిసి.. రాష్ట్ర బడ్జెట్ ప్రతులను ఆమెకు అందజేశారు.

## రెండు బడ్జెట్లలోనూ చంద్రబాబు
# ప్రజలను మోసం చేశారు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెండు బడ్జెట్లలోనూ ప్రజలను చంద్రబాబు మోసం చేశారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన తాడేపల్లిలో గవర్నర్ ప్రసంగం, వార్షిక బడ్జెట్‌పై మీడియాతో మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక రెండు బడ్జెట్స్ ప్రవేశపెట్టారని తెలిపారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అన్నట్లుగా బడ్జెట్ ఉందని కామెంట్ చేశారు. ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం కొనసాగిందని అన్నారు. హామీల గురించి అడిగితే వాళ్ల దగ్గర సమాధానం లేదని ఫైర్ అయ్యారు. మొదటి బడ్జెట్‌లో హామీలకు కేటాయించింది బోడి సున్నా అని ఎద్దేవా చేశారు. రెండో బడ్జెట్‌లో కూడా అరకొరగానే కేటాయింపులు చేశారని దుయ్యబట్టారు. రెండ్ బడ్జెట్లలో ప్రజలను చంద్రబాబు మోసం చేశారని ధ్వజమెత్తారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామంటూ గవర్నర్ ప్రసంగంలో చెప్పించడం సిగ్గుచేటని అన్నారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ప్రగల్భాలు పలికి ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పారని ఫైర్ అయ్యారు. ప్రతి నిరుద్యోగికి రూ.3 వేల నిరుద్యోగ భృతి చెప్పారని ఆ లెక్కన 20 లక్షల మందికి నిరుద్యోగ భృతి కింద రూ.7,200 కోట్లు ఇవ్వాలని అన్నారు. కానీ, ఇప్పటి వరకు నిరుద్యోగ భృతి కోసం ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆరోపించారు. ఉన్న ఉద్యోగాలకు కూడా తీసేస్తున్నారనేది సత్యమన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30లక్షల ఉగ్యోగాలు ఇచ్చామని అన్నారు. 2.66 లక్షల మంది వాలంటీర్లను నియమించామని తెలిపారు. ద్వారా 96 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. ఆర్టీసీ విలీనం ద్వారా 58 వేల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేశామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో మొత్తం 6.31 లక్షల ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు కల్పించామని వైఎస్ జగన్ అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా కొణిదెల నాగబాబు పేరును పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగబాబు సేవలందిస్తున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని నాగబాబు కి సమాచారం ఇచ్చారు. నామినేషన్ కు అవసరమైన పత్రాలు సిద్ధం చేయాలని పార్టీ కార్యాలయాన్ని పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

## నిర్మాణ రంగంలో లేటెస్ట్ టెక్నాలజీని
# బిల్డర్లు అందిపుచ్చుకోవాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి నిర్మాణ విషయంలో సీఎం చంద్రబాబు చాలా విజన్తో ముందుకు వెళ్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కాబోతున్నాయి. ఇందుకు సంబంధించిన టెండర్లు మరో మూడు నాలుగు రోజుల్లో ఓపెన్ చేయబోతున్నారు. ఈ సమయంలో బిల్డర్స్, కాంట్రాక్టర్స్ కి కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ పై అవగావన పెంచే విధంగా ఏపి కన్స్ట్రక్షన్ ఎక్స్ పో నిర్వహించటం చాలా సంతోషంగా వుంది. ఈ ఎక్స్ పో ద్వారా బిల్డర్స్ కన్స్ట్రక్షన్ రంగంలో లెటెస్ట్ టెక్నాలజీ అందివుచ్చుకుని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలో ఎస్ ఎస్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా మార్చి 4వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఏపీ కన్స్ట్రక్షన్ ఎక్స్ పోను బుధవారం ఎంపి కేశినేని శివనాథ్ సందర్శించారు. ఈ ఎక్స్ పో కు విచ్చేసిన ఎంపి కేశినేని శివనాథ్ కు ఎక్స్ నిర్వహకులు, షైనీ గ్రూప్ అధినేత షేక్ బాజీ స్వాగతం పలికారు. ఈ ఎక్స్ పో లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎక్స్ పోలో నిర్వహించిన కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ కాన్ క్లేవ్ లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

# ఎవరు ఎక్కడ ఉండాలో నిర్ణయించేది ప్రజలే

- సాక్షి పత్రికలో స్పీకర్‌పై తప్పుడురాతలు బాధాకరం
- శాసనసభలో విద్య, ఐటిశాఖల మంత్రి నారా లోకేష్
- ఇంట్లో చదువుకునే బిడ్డలందరికీ తల్లికి వందనం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చట్టసభలు చూస్తూ పెరిగినవాడ్ని, చిన్నవయసులో చట్టసభలను చూశాను, అప్పట్లో వ్యక్తిగత దూషణలు ఉండేవి కావు, ప్రజలకు ఏమి కావాలో దానిపైనే చర్చలు జరిగేవని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. వైసిపికి ప్రతిపక్ష హోదా అంశంలో సాక్షి తప్పుడు రాతలపై మంత్రి లోకేష్ స్పందిస్తూ... చట్టసభల్లో ఇది నాకు రెండో అవకాశం, తొలిసారి శాసనసభకు వచ్చా. ఇటీవల ప్రతిపక్ష సభ్యులు బాధ్యత చేయకుండా గవర్నర్ స్పీచ్ ను డిస్టర్బ్ చేసి వెళ్లారు. గతంలో మేం నిరసన తెలియజేసినవుడు బెంచిలవద్దే ఉండి ధర్నా చేశాం, పోడియం వద్దకు రాలేదు. మేం ఎప్పుడూ లక్ష్మణరేఖ దాటలేదు. నేను అసెంబ్లీలో కొత్త మెంబర్ ని. పార్లమెంటులోని 121సి నిబంధన ప్రకారం ప్రతిపక్ష హోదాకు టోటల్ నెం.లో 1/10 ఉండాలని స్పష్టంగా ఉంది. అసెంబ్లీ కండీషన్స్ ఫర్ రికగ్నిషన్ లో కూడా ఈ విషయం పొందుపర్చబడి ఉంది. జగన్మోహన్ రెడ్డి 13, జూన్, 2019న అసెంబ్లీలో మాట్లాడుతూ... చంద్రబాబుగారికి 23మంది సభ్యులు ఉన్నారు, 5గుర్ని లాగేస్తే ఆయనకు ప్రతిపక్ష స్టేటస్ కూడా ఉండదు అని సభ సాక్షిగా వ్యాఖ్యానించారు. స్పీకర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం హౌస్ పరువు తగ్గిస్తుంది. సాక్షి పత్రికలో తప్పుడు రాతలు బాధాకరం. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారు. ప్రజాప్రతినిధులుగా ప్రజలు తరవున పోరాడాల్సి ఉంది. జగన్మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి కంటే ఎక్కువగా జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చాం. ప్రభుత్వం ఎక్కడా వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదు. చట్టాన్ని ఉల్లంఘించడం, దానిని హౌస్ పైన రుద్దడం బాధాకారం. ఎవరు అధికారంలో ఉన్నా ఇది కరెక్టు కాదు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని మంత్రి లోకేష్ చెప్పారు.

తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో వైసిపి సభ్యులు పంపిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... తల్లికి వందనం పథకానికి సంబంధించిన గైడ్ లైన్స్ త్వరలో ఇస్తాం. బడ్జెట్ లో రూ.9407 కోట్లు ఈ పథకానికి కేటాయించాం. గత ప్రభుత్వంలో వారు సంవత్సరానికి 5,540 కోట్లు కేటాయించారు, గతంతో పోలిస్తే ఇది 50శాతం అధికం. ఎన్నికలకు ముందుకు బాబు సూపర్ 6 అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాం. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తల్లికి వందనం పథకాన్ని ఆనాడు చంద్రబాబుగారు ప్రకటించారు. భారతదేశంలో రీప్లేస్ మెంట్ రేట్ లో తమిళనాడు తర్వాత స్థానంలో ఎపిలో ఉంది. మేనెలలో తప్పనిసరిగా ఇంటిలో ఎంతమంది చదువుకునే బిడ్డలు ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపజేస్తామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

**జిల్లాకో యూనివర్సిటీ ఉండాలన్నది మా లక్ష్యం**

ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు గతవైభవం తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి సంకల్పం. వచ్చే అయిదేళ్లలో ప్రపంచంలో టాప్ -100లో ఎపి వర్సిటీ ఉండాలని నాకు టార్గెట్ ఇచ్చారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ లో 9వస్థానం నుంచి 3వస్థానానికి తేవాలని చెప్పారని నారా లోకేష్ పేర్కొన్నారు. శాసనసభలో పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... కలికిరిలో సుమారు రూ.650 కోట్లతో ఇంజనీరింగ్ కళాశాల భవనాలు నిర్మించడం జరిగింది. హైవే నెం.75పై పెద్దఎత్తున ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఉంది.

**కలికిరి ఇంజనీరింగ్ కాలేజిని యూనివర్సిటీ స్థాయికి పెంచాలి.**

పూర్వం అన్ని యూనివర్సిటీలు తిరుపతిలో కట్టారు, కుప్పంలో ద్రవిడ యూనవర్సిటీ ఉందని తెలిపారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ...నెల్లూరు జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల లేదు. ఇంజనీరింగ్, ఫార్మా కాలేజిలు పెట్టి తమ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. నెల్లూరులో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటుచేసి, ఆర్ట్స్ కోర్సులను ప్రవేశపెట్టండి. నెల్లూరు విక్రమసింహపూరి యూనివర్సిటీలో 130 టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ కొరత ఉంది. యూనివర్సిటీలో తాగునీటి సమస్య పరిష్కరించండి, హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరారు. మంత్రి లోకేష్ సమాధానమిస్తూ... పీలేరులో పాదయాత్ర చేసినవుడు కిషోర్ కుమార్ రెడ్డి అక్కడ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న మౌలిక సదుపాయాలను చూపించారు. దీనిపై అధికారులతో చర్చించాం, అక్కడ యూనివర్సిటీ హోదా ఇచ్చే అంశాన్ని కిశోర్ కుమార్ కుమార్ రెడ్డి గారితో చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటాం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని మేం భావిస్తున్నాం. ఎఫ్లియేషన్స్ ఎలా చేయాలనే విషయమై పూర్తిస్థాయి చర్చ అవసరం. పాఠశాల విద్యలో ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోంది. ఉన్నత విద్యలో కూడా పెద్దఎత్తున సంస్కరణలు తేవాలని భావిస్తున్నాం. యూనిఫైడ్ రూల్స్ తెస్తే ఎలా ఉంటుందనే విషయమై చర్చిస్తున్నాం. రూల్ ఆప్ కమిషనరేట్, ఉన్నత విద్యామండలి, కరిక్యులమ్ ప్రక్షాళనపై లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అడిగిన ప్రశ్నకు సంబంధించి మంత్రి సమాధానమిస్తూ... ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్లు తక్కువగా ఉన్నాయి. వీటిని బలోపేతం చేసి ఇండస్ట్రీ కనెక్ట్ ఎలా తీసుకురావాలనే అంశంపై దృష్టిసారించాం. మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు, ఆర్ట్స్ కోర్సులు ఎలా అమలు చేయాలనే విషయాన్ని చర్చిస్తాం. ప్రత్యేకించి ఆర్ట్స్ కోర్సుల్లో అడ్మిషన్లు, ప్లేస్ మెంట్స్ తక్కువగా ఉన్నాయి. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ కాకుండా ఇతర కోర్సుల్లో కూడా ఇండస్ట్రీ కనెక్ట్ చేసి ప్లేస్ మెంట్ వచ్చేలా కృషిచేస్తాం.

**ఎయిడెడ్ కాలేజిలకు ఒక ప్రత్యేకమైన పాలసీని తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం.**

ఎయిడెడ్ విద్యాసంస్థల పరిరక్షణకు ప్రతిపక్షంలో ఉన్నవుడు మేం పెద్దఎత్తున పోరాడాం. గత ప్రభుత్వం ఎయిడెడ్ వ్యవస్థ రద్దు చేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. దీనిపై విద్యార్థులు, ప్రజాసంఘాలు ధర్నాలు చేపడితే డిగ్రీ కాలేజిలోకి పోలీసులను పంపి లాఠీచార్జి చేయించారు. ఎంతోమంది ప్రముఖులతో పాటు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కూడా ఎయిడెడ్ కళాశాలలోనే చదివారు. వైసిపి ప్రభుత్వ నిర్ణయంపై నాడు మేం పోరాటంవల్లే మూడు ఆప్షన్స్ ఇచ్చారు. అప్పుడు కూడా ఎయిడ్ అడగవద్దని చెప్పారు. ఎయిడెడ్ కాలేజిలకు ఒక ప్రత్యేకమైన పాలసీని తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దీనికి శాశ్వతమైన పరిష్కారం చూపాల్సి ఉంది. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్స్, ప్రొఫెసర్స్ కలిపి 4330మంది అధ్యాపక పోస్టులకు గాను ప్రస్తుతం 1048 మాత్రమే న్నారు. 3282 ఖాళీలను భర్తీచేయాల్సి ఉంది. ర్యాంకింగ్స్ మెరుగుపడాలంటే ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. వన్ మ్యాన్ కమిటీ రిపోర్టు వచ్చిన వెంటనే న్యాయపరమైన చిక్కులను తొలగించి ఖాళీలను భర్తీచేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పోస్టులు అమ్మకానికి పెట్టకుండా చర్యలు తీసుకోవాలని బుచ్చయ్య చౌదరి కోరగా, ప్రభుత్వ రికట్ మెంట్ తర్వాత కొత్త ఎయిడెడ్ పాలసీలో అటువంటివి జరగకుండా చూస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

## సీఎం చంద్రబాబును కలిసిన ఉత్తరాంధ్ర
# టీచర్స్ ఎమ్మెల్సీ శ్రీనివాసులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిశారు. ఉండవల్లి నివాసంలో సీఎంను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తన విజయానికి అన్ని విధాలా సహకరించినందుకు సీఎంకు, కూటమికి శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసులును సీఎం అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. టీచర్ల సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ విశేషంగా కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాలసీల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటున్నామని సీఎం అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నాణ్యమైన బోధనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, పీఆర్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య, ఏపీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలజీ, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు ఏజీఎస్ గణపతి రావు, ఎస్టీయు విశాఖ జిల్లాకార్యదర్శి ఇ.పైడి రాజు, ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.సదాశివరావు, ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర సీపీఎస్ కన్వీనర్ గుజ్జల తిరుపాల్, గుంటూరు జిల్లా పీఆర్‌టీయు అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ, రిటైర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాశీ విశ్వేశ్వరరావు, తదితరులు ఉన్నారు.


# ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- రెండవ రోజు జర్మనీ పర్యటనలో బిజీ బిజీగా గడిపిన బృందం
- పెట్టుబడులు పెట్టించేందుకు విస్తృత ప్రయత్నాలు చేస్తోన్న టీమ్
- ఏపీ పర్యాటక రంగ అవకాశాలపై మంత్రి కందుల దుర్గేష్ వివరణపై వెల్లువెత్తిన ప్రశంసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రపంచ పర్యాటకుల గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. జర్మనీ పర్యటనలో ఉన్న మంత్రి కందుల దుర్గేష్ బృందం పెట్టుబడులు ఒడిసిపట్టేందుకు విస్తృత ప్రయత్నాలు చేస్తోంది. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట విరామం లేకుండా రెండో రోజూ వివిధ పారిశ్రామిక వేత్తలతో సమావేశం అయ్యారు. పెట్టుబడికి అనుకూలమైన వాతావరణం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, బలమైన పర్యాటక మౌలిక సదుపాయాలతో, ఆంధ్రప్రదేశ్ ప్రయాణ, ఆతిథ్య రంగంలో వ్యాపారాలకు అసమానమైన అవకాశాలను అందిస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యాపారాన్ని సులభతరం చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచంలోని ప్రముఖ ప్రయాణ వాణిజ్య ప్రదర్శన ఐటీబీ బెర్లిన్ 2025లో ప్రసంగించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పర్యాటక అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ప్రపంచ దిగ్గజ సంస్థల ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. అనంతరం ఏపీ పర్యాటకాభివృద్ధికి ఉన్న అవకాశాలు, వనరులు, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ-2024-29 విధి విధానాలు, రాష్ట్ర భౌగోళిక అంశాలు, పెట్టుబడి అవకాశాలపై జర్మనీలోని భారత రాయబారి హెచ్.ఈ అజిత్ గుప్తేతో కలిసి వరల్డ్ మీడియా ప్రతినిధుల సమక్షంలో మంత్రి దుర్గేష్ పలు అంశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రపంచ పెట్టుబడిదారులు, టూర్ ఆపరేటర్లు మరియు పరిశ్రమల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐటీబీ బెర్లిన్ -2025 సదస్సుకు ఏపీ ప్రభుత్వ ప్రతినిధిగా హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. స్థిరమైన, సాంకేతికత ఆధారిత పర్యాటక అభివృద్ధికి అపారమైన సామర్థ్యంతో అభివృద్ధి చెందుతున్న పర్యాటక కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను హైలైట్ చేశారు. అంతర్జాతీయ పర్యాటకులకు కీలకమైన ఆకర్షణలుగా ఉన్న1000 కి.మీల సుదీర్ఘ విశాల సముద్రతీరం, అందమైన బీచ్ లు, ఎత్తైన హిల్ ప్రదేశాలు, విభిన్న ప్రకృతి రమణీయ ప్రాంతాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, చారిత్రాత్మక కట్టడాలు, గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని మంత్రి దుర్గేష్ నొక్కి చెప్పారు. పర్యావరణ పర్యాటకం, బీచ్ టూరిజం, వారసత్వ పర్యాటకం, లగ్జరీ హాస్పిటాలిటీ, స్మార్ట్ టూరిజం, మౌలిక సదుపాయాలలో పెట్టుబడులను ప్రభుత్వం ఆశిస్తుందన్నారు. తదుపరి తరం ప్రయాణికులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్ ఏఐ-ఆధారిత పర్యాటక అనుభవాలు, డిజిటల్ గైడ్ వ్యవస్థలు, పర్యావరణ అనుకూల రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తోందన్నారు. సాంకేతికత, ఆవిష్కరణ, స్థిరమైన పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అగ్ర ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా ఉంచడమే తమ దార్శనికతన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఓడరేవులు, హై-స్పీడ్ రోడ్ నెట్‌వర్క్‌లు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటకులకు అందుబాటులో ఉండే గమ్యస్థానంగా చేస్తాయన్నారు. ఐటిబి బెర్లిన్ సందర్భంగా గ్లోబల్ సహకారం, ఎంఓయూలు, డిజిటల్ టూరిజం, ఆతిథ్య పెట్టుబడులు, స్థిరమైన ప్రయాణ కార్యక్రమాలలో భాగస్వామ్యాల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి బృందం యూరోపియన్ టూరిజం బోర్డులు, ప్రపంచ పెట్టుబడిదారులు మరియు సాంకేతిక సంస్థలతో నిమగ్నమై ఉందన్నారు. అంతర్జాతీయ పర్యాటకులకు ప్రధాన ప్రయాణ గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ప్రోత్సహించడానికి కీలక వాటాదారులతో అవగాహన ఒప్పందాలు (ఎంఓయులు) గురించి కూడా మంత్రి చర్చించారు. రాష్ట్రం పన్ను ప్రయోజనాలు, భూమి సబ్సిడీలు, పర్యాటక పెట్టుబడులకు ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలను అందిస్తుందన్నారు. బీచ్ రిసార్ట్‌లు, హెరిటేజ్ కారిడార్ అభివృద్ధి, అడ్వెంచర్ టూరిజం హబ్‌లు లాభదాయకమైన అవకాశాలను అందిస్తాయని సూచించారు. దక్షిణ భారతదేశ పర్యాటకానికి ఏపీ ముఖద్వారమని వెల్లడిస్తూ అంతర్జాతీయ పర్యాటక పెట్టుబడులకు గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దేందుకు బెర్లిన్ సదస్సు ఉపకరిస్తుందని భావిస్తున్నామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు వివరిస్తూ ఏపీ పర్యాటకాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. వరల్డ్ మీడియా కాన్ఫరెన్స్ లో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో ప్రపంచ ప్రఖ్యాత తిరుమల వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఉందని, అత్యధిక పర్యాటకులు సందర్శించిన ప్రదేశంగా నిలిచిందని తెలిపారు.

# బిజేపీలోకి విజయసాయి రెడ్డి ?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో కీలక పరిణామం. వైసీపీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఒకప్పుడు ఎంతో సన్నిహితుడుగా ఉన్న మాజీ ఎంపీ విజయ్ సాయి రెడ్డి బీజేపీ లో చేరిక ముహూర్తం ఖరారు అయింది. కొద్ది రోజుల క్రితమే విజయసాయిరెడ్డి మూడు సంవత్సరాలకు పైనా ఉన్న రాజ్య సభ సభ్యత్వానికి రాజీనామా చేయటంతో పాటు వైసీపీ కి కూడా గుడ్ బై చెప్పారు. అప్పటిలో ఇదే పెద్ద సంచలనంగా మారింది. ఇక రాజకీయాలకు తనకు సంబంధము లేదు అని... తనకు ఎంతో ఇష్టమైన వ్యవసాయం చేసుకుంటాను అంటూ సంచలన ప్రకటన చేశారు. చెప్పినట్లే వ్యవసాయ క్షేత్రంలో ఫోటోలు దిగి కూడా సోషల్ మీడియా లో షేర్ చేశారు. కానీ ఇటీవలే విజయసాయి రెడ్డి హైదరాబాద్ పర్యటనకు వచ్చిన ఉప రాష్ట్రపతి ధన్‌కర్ స్వాగత కార్యక్రమంలో ప్రముఖంగా పాల్గొని అందరిని ఆశ్చర్యపరిచారు. ఉప రాష్ట్రపతి కూడా సిట్టింగ్ ఎంపీల కంటే ఆయనకే ప్రాధాన్యత ఇవ్వటం హాట్ టాపిక్ గా మారింది. దీంతో విజయసాయిరెడ్డి మళ్ళీ యాక్టివ్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఉంది అనే చర్చ కూడా ప్రారంభం అయింది. ఈ సమయంలో అత్యంత ఆసక్తికరం సమాచారం వస్తోంది. ఇప్పటికే ఆయన బీజేపీ లో చేరే ముహూర్తం ఖరారు అయింది అని... జూన్ లేదా జులై లో విజయసాయిరెడ్డి బీజేపీ లో చేరే అవకాశం ఉంది అని అత్యంత విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వైసీపీ లో ఉన్నప్పుడు కూడా విజయసాయిరెడ్డి కి అటు ప్రధాని మోడీ తో తీ తో పాటు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా తో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. వైసీపీ కి దూరం అయినా విజయసాయి రెడ్డి బీజేపీ లో చేరితే రాజకీయంగా జగన్ కు మరిన్ని చిక్కులు తప్పని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇప్పటికే రకరకాల కారణాలతో బీజేపీ ప్రస్తుతం జగన్ ను దూరం పెడుతోంది. ఈ తరుణం లో విజయసాయిరెడ్డి బీజేపిలో చేరితే అక్కడ క్రియాశీలకంగా వ్యవహరించక తప్పదు. అప్పుడు వైసీపీకి, బిజేపీకి మధ్య విబేధాలు పెరిగే అవకాశాలు లేకపోలేదు.




# మేకింగ్ ఇండియా లక్ష్యంగా పని చేయాలి : ఎంపీ ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బ్యాంకర్లు మేకింగ్ ఇండియా లక్ష్యంగా పనిచేయాలని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.యూనియన్ బ్యాంక్ రీజనల్ ఆఫీసు, సికింద్రాబాద్ లో ఎమ్మెస్ ఎం ఈ క్యాంప్ కి హాజరై లోన్ యూనిట్లను ఎంపీ ఈటల రాజేందర్ అందించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తాను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు బ్యాంకర్లతో లోన్లు ఎక్కువ ఇవ్వాలని ఎప్పుడు గొడవపడేవాన్ని. బ్యాంకుల రిఫార్మ్ వల్ల బ్యాంకర్ల చేతులు కట్టేసారు. మోడీ వచ్చాక మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా స్లోగన్ కావొద్దు నిజం కావాలని కృషి చేస్తున్నారు. భారత్ నంబర్ 1 స్థానంలో నిలబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు. మేదాసంపత్తికి కొదవలేని దేశం మనది. ప్రపంచం అంతా నిరుద్యోగ సమస్య ఉంది. దీనిని తీర్చడానికి నాలుగు లక్షల కోట్లు బడ్జెట్ లో పెట్టిన వారు మన ప్రధాని నరేంద్ర మోడీ. ఆయన స్ఫూర్తి అర్థం చేసుకొని ఎక్కువ మంది యువతకు లోన్లు ఇవ్వండి అని అన్నారు.బ్యాంకర్లు నియమనిబంధనలు పేరుతో రుణాలు మంజూరు చేయడంలో అనేక ఇబ్బందులు పెడుతున్నారని.. నేను ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు 50 వేల రూపాయల ఆర్థిక సాయం ప్రభుత్వం నుండి అందించామన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు కొత్తగా ఏర్పడ్డ ప్రాంతాలు ఎక్కువ ఉన్నాయి. ఇండస్ట్రియల్ కారిడార్ ఎక్కువ. దేశంలో ఉపాధి వెతుక్కుని వచ్చిన వారిని అక్కున చేర్చుకున్న గడ్డ. బ్యాంకుల్లో కంప్యూటీకరణ పెరిగిన తరువాత మ్యాన్ పవర్ తగ్గింది, ఫీల్డ్ ఆఫీసర్స్ సంఖ్య తగ్గి లోన్లు ఇచ్చే ప్రక్రియ తగ్గింది. బ్యాంకర్లు ఉద్యోగుల సంఖ్యను పెంచండి. లోన్లు ఎక్కువ ఇవ్వండి. సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి కానీ దానివల్ల ఉపాధి పోకూడదు. అప్రైసల్ ప్రపోజల్స్, బ్యాలన్స్ షీట్ల కంటే ఇంటెన్షన్ ముఖ్యం. ప్రపంచమే గ్లోబల్ విలేజ్ అని చెప్పుకున్న అమెరికాలో ఏం జరుగుతుందో చూస్తున్నాం.అందుకే ఉన్న కంపెనీలను కాపాడుకుందాం. స్టార్ట్ అప్ లకు మద్దతు ఇవ్వాలని బ్యాంకర్లను కోరుతున్నాం. ప్రభుత్వం ఎంత చేసిన మీలాంటి వారి మద్దతులేనిది నిరుద్యోగసమస్య తీరదు. ఒకప్పుడు ఆహారధాన్యాలు దిగుమతి చేసుకున్న మనం, ఇప్పుడు ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగినం అంటే అది మోడీ కృషివల్లనే అని స్పష్టం చేశారు.

# ఉగాది నుండి కొత్త రేషన్ కార్డులు



● రేషన్ కార్డు కోసం ఎదురు చేస్తున్న వారికి గుడ్ న్యూస్ ● లేత నీలిరంగులో కొత్త రేషన్ కార్డులు ● నూతన రేషన్ కార్డులకు క్యూఆర్ కోడ్‌లు ● కొనసాగుతున్న రేషన్ కార్డులను సైతం నూతన రేషన్ కార్డు పరిధిలోకి ● రాష్ట్రంలో 80 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చే అవకాశం ● రేషన్ కార్డు జారీలపై అధికారులకు సీఎం దిశా నిర్దేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది.

ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు.

ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# వీడిన ఉత్కంఠ..

## కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం బీజేపీ కైవసం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కరీంనగర్: కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయం సాధించినట్లు అధికారులు ప్రకటించారు.

# ప్రభుత్వ స్థలాలు వేలం వేస్తే అడ్డుకుంటాం

● ప్రభుత్వ బీసీ కాలేజీ హాస్టల్లకు గురుకుల పాఠశాలలు నిర్మించండి ● రెవెన్యూ మంత్రితో బీసీ సంఘం ప్రతినిదులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ స్థలాలు గచ్చిబౌలిలో 400 ఎకరాలను అమ్మి 30వేల కోట్లు సేకరించాలని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. అలాగే ఇతర చోట్ల కూడా అమ్మి బడ్జెట్ సేకరించాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ స్థలాలను వేలం వెయ్యరాదని, ఇది బీసీ కాలేజీ హాస్టళ్ళు, బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ నేడు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సచివాలయంలో కలిసి విజ్ఞప్తి చేశాడు. చర్చలు జరిపారు. ఈ చర్చలలో రాజేందర్ ముదిరాజ్, ర్యాగా రమేష్, పగిళ్ళ సతీష్, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మన రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 295 హాస్టళ్ళు నిర్వహిస్తున్నారు. కానీ ఒక హాస్టల్ కి కూడా స్వంత భవనం లేదు. హాస్టళ్ళు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న ఒక దానికి కూడా స్వంత భవనాలు లేకపోవడం అన్యాయం. అలాగే 320బి.సి గురుకులాలకు స్వంత భవనాలు లేవు. అన్నీ ప్రభుత్వ ఆఫీసులకు స్వంత భవనాలు యున్నవి. అన్నీ పాఠశాలలకు స్వంత భవనాలు యున్నవి. కానీ కేవలం ప్రభుత్వ బి.సి హాస్టళ్ళకు, గురుకులాలకు ఒక్క స్వంత భవనం లేకపోవడంతో న్యాయం ఏమైనయుందా! చివరకు వందల కోట్ల రూ. పెట్టి ఫ్లై ఓవర్స్. స్కై ఓవర్స్ అండర్ వేవర్స్ నిర్మిస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకొనే, బి.సి విద్యార్థులకు స్వంత భవనాలు నిర్మిందాలనే ఆలోచని ఎందుకు రావడం లేదు. దీని మూలంగా మానవ వనరులను తీర్చిదిద్దవలసిన హాస్టళ్ళు సౌకర్యాలు లేక జ్ఞాన వికాసం పొందలేక పోతున్నారు. ఇది ఎదుగుతున్న సమాజనికి నష్టం. ఇది బీసీ విద్యార్థులకు నిర్లక్ష్యం చేయడమే అవుతుంది. అంటే కాదు మానవ వనరులను తీర్చి దిద్దా లేకపోతున్నాం..

స్వంత భవనాలు లేకపోవడం వలన అద్దె భవనాలలో నిర్వహిస్తున్నారు. అద్దె భవనాలలో చాలీ-చాలని వసతులతో విద్యార్థులు కిక్కిరిసి యున్నారు. దీని వలన విద్యార్థులు ఆరోగ్యం దెబ్బతింటుంది. చదువు దెబ్బతింటుంది. పైగా ఏటా అద్దె కింద కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. కావున అన్ని వసతులతో స్వంత భవనాలు నిర్మాణం చేయవలసియుంది. ఇటీవల బీసీ సంఘం నాయకత్వాన 10 మంది నాయకులు ప్రధానమంత్రిని కలిసి బీసీ హాస్టళ్ల నిర్మాణానికి బడ్జెట్ ఇవ్వాలని కోరాము, ప్రధానమంత్రి సోషల్ జస్టిస్ మంత్రిని కలిసి చర్చలు జరుపుతామని ఫోన్ చేశారు. ప్రధానమంత్రి ఆదేశాల ప్రకారం మేము సోషల్ జస్టిస్ మంత్రితో చర్చలు జరిపాము. అక్కడ మంత్రిగారు ఆదేశాలు ఇచ్చిన వివరాలు దేమిటంటే

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కాలేజీ హాస్టళ్ళ నిర్మాణానికి స్థలాలు సేకరించి ప్రతి పాదనలు పంపితే బాలికల హాస్టళ్ళకు 80శాతం, బాలుర హాస్టళ్ళకు 60 శాతం గ్రాంటు ఇస్తామని ప్రధాని చెప్పాడు. కావున రాష్ట్ర ప్రభుత్వం స్థలాలు అమ్మకుండా బి.సి హాస్టళ్ళకు గురుకులకు స్థలాలు ఈ క్రింది విధంగా కేటాయిందాలని కోరారు. సేకరించినప్పుడు క్రింది అంశాలను దృుష్టిలో పెట్టుకోవాలి. గచ్చిబౌలి లో 4000 ఎకరాల స్థలం యుంది. నగరంలో బి.సి కాలేజీ హాస్టల్స్ కు చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు యున్నవి.మలక్ పేట్ ప్రింటింగ్ ప్రెస్ దగ్గర 50 ఎకరాలు యున్నవి. చంచల్ జైల్ బ్యాక్ సైడ్ 100 ఎకరాలు యున్నవి. టీవీ టవర్ బ్యాక్ సైడ్ పాత ప్రభుత్వ క్వార్టర్స్ 50 ఎకరాలు స్థలం యుంది.రైస్ కోర్స్ స్థలం 168 ఎకరాలు యుంది. ఇవే కాక హైదరాబాదులో ఉస్మానియా యూనివర్సిటీ నాలుగు దిక్కుల నాలుగు చోట్ల తార్నాకలో లెక్చరర్స్ క్వాటర్స్ ఖాళీగా యున్నవి పాడు పడ్డావి ఆ స్థలంలో పది హాస్టళ్ళు నిర్మించవచ్చు. టీవీ స్టూడియో దగ్గర ఒక 6 హాస్టళ్ళు నిర్మించవచ్చు. విద్యానగర్ పై ఉస్మానియా వైపు స్థలాలు తీసుకోవాలి. వెంటనే యూనివర్సిటీ వైస్ ఛాన్ లర్ సంప్రదించి స్థలాలు సేకరణ చేయగలరు.

## అఖిలభారత పద్మశాలి మహాసభకు
# మంత్రి పొన్నంకు ఆహ్వానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈనెల 9వ తేదీన హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన అఖిలభారత మహాసభ తెలంగాణ ప్రాంత పద్మశాలి మహాసభ కు రావాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను అఖిల భారత పద్మశాలి పద్మశాలి సంఘం నాయకులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చేనేత వృుత్తికి సంబంధించిన వాళ్ళ అంశాలపై మంత్రితో చర్చించారు.చేనేత వృుత్తి నడుస్తున్నందువల్ల పద్మశాలీలు చేనేత కుల అస్తిత్వం ఇంకా ఉందనీ మంత్రికి గుర్తు చేశారు. చేనేత కులాన్ని యూనిట్ గా తీసుకొని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలనీ కోరారు. చాలామంది మా పద్మశాలి సమాజంలో వివిధ వృుత్తుల్లో వివిధ రంగాలలో స్థిరపడి జీవన కొనసాగిస్తున్నారు వారిలో ఎవరైతే ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారో వారందరి కి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశాలి కార్పొరేషన్ కు నిధులు పాలకవర్గాన్ని అతి తొందర్లోనే ఏర్పాటు చేసి ఆదుకోవాలని మనవి చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడయాత్రలో ప్రకటించిన విధంగా చేనేత కి జీఎస్టీ రాష్ట్ర ప్రభుత్వ వాటా ను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు. త్రిఫ్ట్ ఫండ్ పథకంలో భాగంగా అనుబంధ కార్మికులు గతంలో చెల్లించిన మాదిరిగానే 600 నుండి 800 ల కు పెంచాలనీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి, సెక్రెటరీ జనరల్ గడ్డం జగన్నాథం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమర్త మురళి, జనరల్ సెక్రెటరీ మాచర్ల రామచందర్ రావు, అఖిలభారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇన్చార్జ్ అవ్వారి భాస్కర్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు మెతుకు సత్యం, వాసాల రమేష్, యువజన విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, గౌతమ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సెక్రటేరియట్ స్పోర్ట్స్ మీట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సెక్రటేరియట్ స్పోర్ట్స్ మీట్ ఎల్బీ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతా కుమారి, తెలంగాణా స్పోర్ట్స్ అథారిటీ సోని బాలా దేవి, అంబేద్కర్ తెలంగాణా సచివాలయం సంఘం నాయకులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రెసిడెంట్, జే ప్రేమ్ ( దేవేందర్ ), ప్రధాన కార్యదర్శి, ఎం. నవీన్,వైస్ ప్రెసిడెంట్, వి. కైలాష్,ట్రెసరర్, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం ను ముఖ్య అధితి జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్న సచివాలయం, అసెంబ్లీ సచివాలయం ఉద్యోగుల చే గౌరవ వందనం స్వీకరించారు. స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం లో చీఫ్ గెస్ట్ అయినా శాంతి కుమారి, , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారు మాట్లాడుతూ ఉద్యోగులు పెద్ద సంఖ్య లో హాజరు కావడం సంతోషంగా ఉందని, ఈ నాలుగు రోజులు స్పోర్ట్స్ మీట్ లో ఉద్యోగులు ఉత్సాహం గా స్పోర్ట్స్ ఆడాలని కోరారు, ప్రభుత్వం నుండి ఉద్యోగుల స్పోర్ట్స్ మీట్ కి సహకారం ఉంటుందని తెలిపారు. అలాగే గిరి శ్రీనివాస్ రెడ్డి, ప్రెసిడెంట్, బిఆర్అం బేద్కర్ తెలంగాణా సచివాలయం సంఘం మాట్లాడుతూ ఆడుతూ పడుతూ పని చేయాలనీ అప్పుడే ఉద్యోగుల పని సామర్థ్యం పెరుగుతుందని అసోసియేషన్ తరవున ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్, సాంస్కృుతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. స్పోర్ట్స్ మీట్ లో క్రికెట్ స్టేడియంలో బాట్ పట్టుకొని ఆడి సెక్రటేరియట్ స్పోర్ట్స్ మీట్ -2025 ను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌కు బిగ్ షాక్..

● పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ సహా వారందరికీ నోటీసులు..! ● సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం..



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసుపై సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో.. రేవంత్ రెడ్డి సర్కార్ మీద సుప్రీం ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రశ్నల వర్షం కురిపిస్తూ.. అసహనం వ్యక్తం చేసింది. ఈ మేరకు నోటీసులు కూడా జారీ చేసింది సుప్రీం కోర్టు. బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచి.. కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అసెంబ్లీ స్పీకర్ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ మీద మరోసారి విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజాప్రతినిధుల పదవీ కాలం పూర్తయ్యే వరకు కూడా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే.. విలువలు ఏముంటాయంటూ స్పీకర్ను సుప్రీం కోర్టు నిలదీసింది. దీనిపై స్పందించిన స్పీకర్ తరవున న్యాయవాది ఇప్పటి వరకు తమకు నోటీసులు అందలేదని కోర్టుకు చెప్పటం గమనార్హం. స్పీకర్ తరవు న్యాయవాది వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. ఈ కేసులో ప్రతివాదులైన అసెంబ్లీ సెక్రెటరీ, స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల కమిషన్తో పాటు హైకోర్టు రిజిస్ట్రార్కు కూడా సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులకు మార్చి 22వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ధర్మాసనం మార్చి 25వ తేదీకి వాయిదా వేసింది.

అయితే బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్పై పలుమార్లు విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ బెంచ్.. 10 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందిగా స్పీకర్కు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పును సవాల్ చేస్తూ అసెంబ్లీ సెక్రెటరీ ప్రత్యేక బెంచ్కు అప్పీల్ చేసుకోగా అనర్హులుగా ప్రకటించేందుకు ఎంత సమయం తీసుకోవాలో స్పీకర్ నిర్ణయం తీసుకోవచ్చని తెలిపింది. అయితే ఎన్ని రోజులైనప్పటికీ స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయటంతో ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది.

# కాంగ్రెస్ కాదు... రెడ్డి కాంగ్రెస్...

## కాంగ్రెస్ పార్టీపై మధు యాష్కి సంచలన ఆరోపణలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అసలు కాంగ్రెస్ పార్టీ కాదని రెడ్డి కాంగ్రెస్ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ మధుయాష్కి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడనీ ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను పిలువ లేదన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన నేపథ్యంలో మాజీ ఎంపీ సీనియర్ కాంగ్రెస్ నేత మధు యాష్కి కి చేసిన ఆరోపణలు సరికొత్త చర్చకు దారి తీసాయి. త్వరలో కాంగ్రెస్ పరిణామాలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాలి.

# వినియోగదారుల సొమ్ము ఇవ్వాలని తీర్పునిచ్చిన న్యాయమూర్తి




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: థాయిలాండ్ దేశ విహారయాత్ర కోసం చెల్లించిన డబ్బులను విహారయాత్ర, సౌకర్యాలు అందించకుండా ఇబ్బంది గురి చేసిన అర్చన ట్రావెల్స్ ను పరిహారం చెల్లించాల్సిందిగా ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ చైర్మన్ వి.లలిత, సభ్యురాలు ఎ.మాధవీలత బుధవారం తీర్పునిచ్చారు.ఫిర్యాదుదారుని తరవున వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, ఎం.అప్పారావు, కొలికొండ.శరత్ బాబున్యాయవాదులు గా ఈ కేసును జిల్లా వినియోగదారుల రక్షణ కమిషన్ లో నమోదు చేసారు.కేసు వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా దంసాలావురం గ్రామానికి చెందిన తుమ్మ అప్పిరెడ్డి వ్యాపారవేత్త అయిన తాను తన భార్య తో కలిసి విహార యాత్రకు వెళ్లేందుకు అర్చన ట్రావెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్, టూర్ అపరేటర్ బద్దం బోజీ రెడ్డి వారి ద్వారా 2023 సంవత్సరం ఏప్రిల్ నెలలో 71,000/-.రూపాయలు అడ్వాన్స్ గా చెల్లించి టూర్ ప్యాకేజ్ తీసుకొన్నామని కాగా అప్పటి నుండి ఏదో కారణాలతో ప్రయాణాన్ని వాయిదా వేస్తూ ఉన్నారని తెలిపారు.తదుపరి మరింత ఆకర్షణీయమైన టూర్ ప్యాకేజీ ఉందని మాయమాటలతో అదనవు చార్జీ అడ్వాన్సుగా వసూలు చేశారని పేర్కొన్నారు. తమ చెల్లించిన డబ్బులను తిరిగి రాబట్టుకునేందుకు ట్రావెల్స్ వారి చుట్టూ తిరిగేందుకు కూడా చాలా ఖర్చు పెట్టాను అని కేసులో తెలిపారు.తాము దాచుకొని పొదువు చేసుకున్న సొమ్ముతో సరైన సమయంలో విదేశీ విహారయాత్రకు వెళ్లాలని ప్రణాళిక వేసుకున్నాం అని, ట్రావెల్స్ వారి నిర్వాహకంతో ఇబ్బందులకు గురయ్యామని కేసులో తెలిపారు. విలువైన సమయంతో పాటు తాము అడ్వాన్సా చెల్లించిన డబ్బును ఇవ్వకుండా ఇబ్బంది పెట్టినందుకు వినియోగదారుల రక్షణ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ కు నివేదించారు.

ఈ కేసును విచారణ చేసిన అనంతరం కమిషన్ వారు అర్చన ట్రావెల్స్కు ప్యాకేజీ టూర్ కు వినియోగదారులు తుమ్మ అప్పిరెడ్డి చెల్లించిన రూపాయలు 71,000/- కేసు నమోదు చేసిన నాటి నుంచి 7 శాతం వడ్డీతో కలిపి మరియు ఫిర్యాదుదారులు కు జరిగిన ఇబ్బందికి వేదనకు పదివేల రూపాయలు లిటిగేషన్ ఖర్చులకు గాను పదివేల రూపాయలు 45 రోజుల్లోవు చెల్లించాలని ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పునిచ్చారు. ఈ కేసులో వినియోగదారులు తరఫున న్యాయవాదులు మల్లెంపాటి.అప్పారావు, వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొలికొండ శరత్ బాబు న్యాయవాదులు గా వ్యవహరించారు.

# బీసీ సీఎం అయ్యేంతవరకు పోరాటమే

● నా రెక్కల కష్టంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది ● మోడీ, రేవంత్ ఒకరికొకరు సహకరించుకుంటున్నారు ● కచ్చితంగా రాహుల్ గాంధీ ఆశయాలు కొనసాగించడానికి పాటు పడతా ● బీసీలను తొక్కేస్తున్నారు ● సీఎం రేవంత్‌తో చర్చకు సై.. ● తీన్మార్ మల్లన్న చాలెంజ్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్గా తీన్మార్ మల్లన్న హాట్ కామెంట్స్ చేశారు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమన్నారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ తననుసస్పెండ్ చేయించారు అంటూ మల్లన్న కామెంట్స్ చేశారు. పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారంటూ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

దీనిపై మల్లన్న బుధవారం మీడియాతో మాట్లాడుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చప్పట్లు కొట్టేటోడు కూడా లేదు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్సు రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు.

ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు.

ప్లాన్ ప్రకారం కాంగ్రెస్ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.

కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్లో స్వేచ్ఛ లేదు.

అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్క్లబ్లో నిర్వహించిన మల్లన్న ప్రెస్మీట్కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.


Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **13.03.2025,10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ : 17.03.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 30-127, మొదటి అంతస్తు. అమరకృష్ణ లాడ్జ్, ఎస్.జి రోడ్, జడ్చెర్ల-509301, మెహబూబ్‌నగర్, తెలంగాణ (మెహబూబ్‌నగర్ జిల్లా) (2214)**

అచంపేట్(TE)(4572)- MSL- 12149, 13263, అమంగల్(AP)(4278)- MSL- 19348, భూత్పూర్(TE)(5225)- MSL- 1656, MSW- 219, గద్వాల్(AP)(3099)- MSL- 18483, 21031, 21360, MHL- 5564, ప్రవేశం (AP)(3783)- MSL- 18314, 19687, 19688, జడ్చర్ల(AP)(2214)- MAL- 12477, MSL- 19155, 27090, 27602, 30481, 30497, MHL- 4208, 5459, 5568, 6033, 6061, కల్వకుర్తి - శ్రీశైలం రోడ్డు(5293)- MHL- 638, కల్వకుర్తి(AP)(2455)- MAL- 24462, MSL- 29740, 31252, MHL- 6223, 7707, కొల్లాపూర్(AP)(4380)- MAL- 9678, 9704, MSL- 9725, 11517, MHL- 4096, కొత్తకోట(AP)(3865)- MAL- 14766, MSL- 17463, 17904, 18376, MHL- 2327, మహబూబ్నగర్-పద్మావతి కాలనీ(3388)- MML- 744, ZIP- 20, మహబూబ్నగర్(AP)(2213)- ZIP- 41, 72, నాగర్కర్నూల్(AP)(2805)- MHL- 4157, MPL- 1197, వనపర్తి(AP)(3715)- MSL- 20410,

**2వ వేలం తేదీ : 17.03.2025, 01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డీ. నెం-40/838, మొదటి అంతస్తు, ఎస్ బిఐ మెయిన్ బ్రాంచ్ దగ్గర, ఎస్.ఆర్. పేట్ పార్క్ రోడ్, కర్నూల్, కర్నూల్, ఆంధ్ర ప్రదేశ్-518001 (కర్నూల్ జిల్లా) (9040)**

ఆదోని(AP)(2887)- MSL- 25751, ఆత్మకూర్(AP)(2547)- MAL- 9072, MSL- 20805, 22555, 26108, SRS- 683, బనగానపల్లి(AP)(3542)- MSL- 13257, 14511, 14565, MDL- 284, 285, బేతంచెర్ల(AP)(3701)- MSL- 23247, 23248, డోన్(AP)(3115)- MSL- 18902, 20700, 20801, 20820, ZIP- 38, MHL- 2442, 2443, 2869, TOS- 56, కొడుమూర్(AP)(2801)- MHL- 3603, కోయిలకుంట్ల(AP)(4571)- MSL- 10949, 11117, కర్నూలు-N R పేట(2023)- MAL- 6648, 7127, MSL- 19073, 19116, ZIP- 16, MHL- 2492, 3096, 3745, 4414, కర్నూలు-పార్క్ రోడ్(3160)- MSL- 9856, కర్నూలు-వెంకటరమణ కాలనీ(3640)- MAL- 6631, MSL- 18787, 19362, 20463, 20494, BTB- 66, కర్నూలు(0706)- MSL- 65830, 66917, MHL- 3688, కర్నూలు-(2352)- MSL- 30713, MHL- 2696, కర్నూలు-UCON దుకాణం(2618)- MML- 636, MSL- 17091, 17336, నందికొట్కూరు(AP)(2619)- MAL- 15839, MSL- 23274, 23600, 24474, నంద్యాల-బైర్మల్ స్ట్రీట్(3659)- MSL- 12312, 12618, 14710, MHL- 1609, 1621, నంద్యాల(0688)- MAL- 7970, 13797, MSL- 57543, 57544, 60737, 60861, 61259, 61260, ZIP- 29, MHL- 5787, 5788, 5789, పత్తికొండ(3934)- MSL- 19362, 18081, 19251, 21341, 21760, 21761, MHL- 2910, 2912, MLM- 446, TON- 288, పేపుల్లీ(3971)- MAL- 9156, 12373, MSL- 13559, 14413, 14414, 14415, వెల్దుర్తి(AP)(3456)- MSL- 12972, MHL- 1796, TON- 41, యెమ్మిగనూరు(AP)(2024)- MSL- 26635,

గమనిక:- వేలం వేసే తేదీ (13.03.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : కర్నూలు
Date : 06.03.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

## పూలన్ దేవి కోవకు చెందని బందిపోటు కుసుమా నైన్!

మనందరికి పూలన్ దేవి తెలుసు,ఆమె వీరగాథ తెలుసుబీ కాని బందిపోటు దొంగగా అపఖ్యాతిని మూటగట్టుకుని, కొన్ని దశాబ్దాల క్రితం అటూ ఉత్తర ప్రదేశ్ లోనూ, ఇటు మధ్యప్రదేశ్ లోనూ భయాన్ని పుట్టించిన కుసుమా నైన్ గురించి అతి కొద్ది మందికే తెలుసు! కథలు వేరైనా ఒక స్త్రి బందిపోటుగానో, హంతకురాలిగానో మారడానికి తనదైన ఒక వ్యథ తప్పకుండా ఉంటుంది. కాని కుసుమ ప్రేమ జీవితమే ఆమెను ఈ బందిపోటు జీవితంలోకి లాగింది.పూలన్ దేవి నాణేనికి ఒక వైపు అయితే, ఇంకో వైపు కుసుమాది. కుసుమా నైన్ ప్రస్తావన ఇప్పుడు రావడానికి కారణం ఈ మార్చ్ ఒకటిన ఆమె మరణించడమే. ఎత్వా జైలులో జీవిత ఖైదు అనుభవిస్తున్న కుసుమా నైన్ ఇరవై ఏళ్లుగా జైలులోనే ఉంది,ఆమె జీవితం కూడా జైలు గోడల మధ్యే ముగిసిపోయింది. ఆమె అంత్యక్రియలను ఆమె భర్త కేదర్ వారి స్వగ్రామంలో జరిపించాడు. అసలు ఎవరి కుసుమ నైన్ ?ఆమె ఎందుకు 14 మందిని నడిరోడ్డు మీద చంపింది? మాములు స్త్రీగా జీవితం ప్రారంభించిన ఆమె బందిపోటుగా మారడానికి కారణాలు ఏంటి? కుసుమ 1964 లో ఉత్తరప్రదేశ్ లోని జాలౌన్ జిల్లాలోని కురౌలి గ్రామంలో జన్మించింది. ఆమెకు పదిహేనేళ్ళ వయసులో తల్లిదండ్రులు కేదార్ తో వివాహం జరిపించారు.అప్పటికే ఆమె బందిపోటు దొంగగా ఉన్న మాధవ్ తో ప్రేమలో ఉంది. కాని ఆ వివాహం ఎంతోకాలం నిలబడలేదు. మాధవ్ ఆమెను అపహరించి విక్రం మల్లా గ్యాంగ్ లో చేర్చాడు. ఆ గ్యాంగులో చేరి కిడ్నాప్ లు,హత్యలు,దోపిడిలు చేసింది.

నాణేనికి ఒక వైపు కథ పూలన్ దేవిది. తనకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె ఎన్నుకున్న మార్గం ఏదైనా తనకు అన్యాయం చేసిన వారి మీద ప్రతీకారం తీర్చుకోగలిగింది.స్వతహాగా ఆమె నేరస్తురాలు కాదు. ఆమె జీవితంలోని విషాదం ఆమెను అలా మార్చింది.కాని దీనికి భిన్నమైన కథ కుసుమాది.కేవలం బందిపోటుగా దోచుకోవడం,హత్యలు చేయడం ఆమెకు వృత్తిగా మారింది. పూలన్ దేవి జీవితం గురించి సూక్ష్మంగా పరిశీలిస్తే, పూలన్ దేవి, “బందిట్ క్వీన్” గా ప్రసిద్ధి పొందింది. బాల్యంలోనే అనేక అన్యాయాలను ఎదుర్కొంది. తనపై జరిగిన లైంగిక దాడులు, సామాజిక వివక్షతలు ఆమెను నేర ప్రపంచంలోకి నడిపించాయి. పూలన్ దేవి విక్రమ్ మల్లా ముఠాలో చేరి, దొంగగా మారింది. అయితే, ముఠాలో అంతర్గత విభేదాల కారణంగా, ఆమెపై మరింత అన్యాయాలు జరిగాయి. ఈ అనుభవాలు ఆమెలో ప్రతీకార భావాలను రేకెత్తించాయి. 1981 ఫిబ్రవరి 14న, పూలన్ దేవి నేతృత్వంలోని దొంగల ముఠా బెహ్మై గ్రామంపై దాడి చేసింది. గ్రామంలోని ఠాకుర్ సామాజికవర్గానికి చెందిన 22 మంది పురుషులను ఒకే చోట చేర్చి, వారిని కాల్చి చంపారు. ఈ మారణహోమం పూలన్ దేవి ఎదుర్కొన్న అన్యాయాలకు ప్రతీకారంగా భావించబడింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బెహ్మై మారణహోమం భారతదేశంలో దొంగల సమస్యపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించింది. ఈ ఘటన తరువాత, పూలన్ దేవి పై అనేక కేసులు నమోదయ్యాయి. 1983లో, ఆమె లొంగిపోయింది. ఆమెపై బెహ్మై మారణహోమం సహా అనేక నేరాల కేసులు నడిచాయి. 1994లో, ఆమెకు మాఫీ లభించింది. తరువాత, ఆమె రాజకీయాల్లో చేరి, లోక్సభ సభ్యురాలిగా ఎన్నికైంది. అయితే, 2001లో ఆమె హత్య చేయబడింది.మొత్తానికి ఆమె జీవితంలో పరివర్తన కూడా ఉంది. కేవలం పరిస్థితులు తప్ప వ్యక్తిగా పూలన్ దేవి తప్పు ఎక్కువశాతం కనిపించదు.

కాని కుసుమా బెహ్మాయి మారణహోమానికి ప్రతీకారం తీసుకోవడానికి 1984 మే 26న ఉత్తరప్రదేశ్లోని ఆస్తా గ్రామంలో 15 మంది మల్లాహ్లను (పడవలు నడిపేవారు) కాల్చిచంపింది. దీనితో ఆమె అంటే ప్రజలకు భయం పెరిగింది. 1996 డిసెంబర్లో, కుసుమ నైన్ రెండు బందీలైన రాజ్ బహదూర్, సంతోష్ నిషాద్ల కళ్లను పొడిచి శిక్షించింది. అదే ఏడాది, ఆమె కాన్పూర్లో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి హర్దేవ్ ఆదర్శ్ను హత్య చేసింది.పహ్కడ్ ముఠాపై ఉన్న కేసుల రికార్డు ప్రకారం, ఉత్తరప్రదేశ్లో 200 నేరాలు, మధ్యప్రదేశ్లో 35 నేరాలకు ఈ ముఠా బాధ్యత వహించింది.

1999 నాటికి కుసుమ, పహ్కడ్ ముఠా లొంగేందుకు సంకేతాలు పంపినా, ఉత్త రప్రదేశ్ పోలీసులు సహకరించలేదు. దీంతో ఆమె మధ్యప్రదేశ్లోని భింద్ ప్రాంతానికి వెళ్లిపోయింది. 1980–2004 మధ్య కుసుమకు వ్యతిరేకంగా అరవై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. చివరికి 2004 జూన్ 8న మధ్యప్రదేశ్లోని డమోహెల్లా లొంగిపోయింది. అనంతరం ఎటావా జైలులో నిర్బంధించబడింది. ఆమెపై నాలుగు ప్రధాన కేసుల్లో విచారణ సాగగా, మూడింటిలో జీవిత ఖైదు, ఒక దోపిడీ కేసులో ఏడు సంవత్సరాల శిక్ష విధించబడింది. అంతేకాకుండా, ఔరయ్యా, కాన్పూర్ నగర్, జాలౌన్ ప్రాంతాల్లో హత్యలు, దోపిడీలకు సంబంధించి ఆమెను దోషిగా తేలుస్తూ కోర్టు జీవితఖైదు విధించింది.

కుసుమాను కూడా జీవితంలోని అనుభవాలు నేరప్రపంచంలోకి నడిపించాయి. అయితే, ప్రతీకారం అనేది సమస్యలను పరిష్కరించదుబీ అది మరిన్ని సమస్యలను సృష్టించగలదు. కుసుమ నైన్ జీవితంలో, ప్రతీకారం ఆమెను మరింత నేరాలకు నడిపించింది, చివరకు ఆమె జీవితాన్ని నాశనం చేసింది. కుసుమ నైన్ తన ముఠాలో కూడా వివక్షతను ఎదుర్కొంది, ఇది ఆమెను మరింత కఠినంగా మార్చింది. సామాజిక అన్యాయాలు, లైంగిక వివక్షతలు, మరియు ఆర్థిక అసమానతలు వంటి అంశాలు వ్యక్తులను నేరప్రపంచంలోకి నడిపించే అవకాశం ఉంటుంది అనడానికి కుసుమ ఒక ఉదాహరణ. ముఖ్యంగా అక్షరాస్యత, ఉద్యోగాలు కరువైన ప్రాంతాల్లో నేరస్తులుగా ఎవరైనా మారడానికి వారి చుట్టూ ఉన్న పరిస్థితులు దోహదం చేస్తాయి. నేర ప్రపంచంలోకి అడుగుపెట్టాక తిరిగి వెనక్కి రావడానికి అవసరమయ్యే సంస్కరణా సానుకూలత కూడా ఉండటం కష్టమే. స్త్రీలకు శారీరక సమర్థత కొన్ని విషయాల్లో పురుషులతో పోలిస్తే తక్కువ శాతం ఉండొచ్చుబీ అయినా తమను తాము బలంగా శారీరకంగా మార్చుకునే కుసుమ లాంటి వారు తమ తోటి స్త్రీల కోసం లేదా సమాజంలో మార్పు కోసం తమ శక్తిని,ధైర్యాన్ని ,బలాన్ని ఉపయోగించకుండా ఇలా సంఘ విద్రోహ శక్తులుగా మారడానికి ఉన్న కారణాల మూలాలను గుర్తించి, ఆ దారిలో నడిచే వారిని అదే ప్రాంతంలో మార్పు కోసం ఉద్యమించేలా చేయాల్సిన అవసరం ఉంది.

# ట్రంప్ దూకుడు అమెరికాకైనా మేలు చేస్తుందా?

- 2017 నుండే అమెరికా రాజకీయ చరిత్రలో ట్రంప్ మార్క్
- ట్రంప్ నిర్ణయాలతో అనిశ్చితిలోకి గ్లోబల్ మార్కెట్లు
- అమెరికా మార్కెట్పై ఆధారపడి ఉన్న చైనా కంపెనీలకు నష్టం
- ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధాన్ని మెక్సికో తగ్గించే అవకాశం
- సమస్యల పరిష్కారం దొరకడం అత్యంత అసంభవం

తేజస్వి
హైదరాబాద్



మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నుకోబడినప్పటి నుండి ట్రంప్ వైఖరి మిగిలిన రాజకీయ నాయకుల కంటే భిన్నంగా ఉంది. సంప్రదాయ రాజకీయాలు, కూటములపై విశ్వాసం కన్నా, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం ఆయన మార్క్ గా 2017 నుండే అమెరికా రాజకీయ చరిత్రలో నమోదైపోయింది. ముఖ్యంగా అమెరికా ఫస్ట్ పేరుతో తన ప్రతి రాజకీయ చర్యను సమర్థించుకోవడం, ఇతర దేశాలతో కనీస లౌక్యం కూడా పాటించనితనంతో తన మొండితనాన్ని ఒక సిగ్నేచర్ కోటలా తన చుట్టూ నిర్మించుకుంటూ వస్తున్న ట్రంప్ మిగిలిన దేశాలపై అధ్యకుడిగా ఎన్నికైన క్షణం నుండి పరోక్షంగా కాకుండా ప్రత్యక్షంగానే ఒక రకమైన రణాన్ని మొదలుపెట్టాడు

ప్రస్తుత సందర్భానికి వస్తే డొనాల్డ్ ట్రంప్ చాలా కాలంగా హెచ్చరిస్తున్న కెనడా మరియు మెక్సికోపై టారిఫ్లు మంగళవారం అమల్లోకి వచ్చాయి. ఈ పరిణామం గ్లోబల్ మార్కెట్లను అనిశ్చితిలోకి నెట్టివేయడంతో పాటు, ఆ దేశాల నుంచి ప్రతిస్పందన చర్యలకు దారితీసింది. మధ్యరాత్రి గడిచిన వెంటనే, కెనడా మరియు మెక్సికో నుంచి దిగుమతయ్యే వస్తువులకు 25% టాక్స్ విధించబడింది, అలాగే, కెనడా ఎనర్జీ ఉత్పత్తులపై 10% దిగుమతి సుంకం విధించబడింది.ఫిబ్రవరిలో చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10% టారిఫ్ను 20%కు పెంచగా, దీనికి ప్రతిస్పందనగా బీజింగ్ మంగళవారం అమెరికా వ్యవసాయ ఉత్పత్తులపై 15% వరకు టారిఫ్లను అమలు చేసింది. అంతేకాక, దాదాపు రెండు డజన్ల అమెరికా కంపెనీలను ఎగుమతి నియంత్రణలు మరియు ఇతర పరిమితులకు లోబరిచింది.

కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో అమెరికా చర్యలపై స్పందిస్తూ, 21 రోజుల్లో 100 బిలియన్ డాలర్లకు పైగా విలువైన అమెరికా వస్తువులపై తన దేశం కూడా ప్రతిస్పందన టారిఫ్లు విధిస్తుందని ప్రకటించారు. మెక్సికో తన ప్రత్యర్థి చర్యలకు వెంటనే ప్రతిస్పందించకపోయినప్పటికీ , అధ్యక్షురాలు క్లాడియా షైన్బామ్ ఆదివారం మెక్సికో సిటీ కేంద్ర ప్రాంగణంలో ప్రజలకు ఉద్దేశించి ప్రతిస్పందన చర్యల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఈ నిర్ణయాన్ని ఆలస్యం చేయడం ద్వారా, ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధాన్ని మెక్సికో తగ్గించే అవకాశాన్ని ఇప్పటికీ ఆశిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

అమెరికా అధ్యక్షుని ఈ చర్యలు అధిక ద్రవ్యోల్బణ భయాలను రేకెత్తించాయి. అయినప్పటికీ, అమెరికన్ ప్రజలకు ఆయన ఇచ్చిన హామీ ప్రకారం, దిగుమతులపై పన్నులు విధించడం దేశీయ ఆర్థిక పురోగతికి సులభమైన మార్గమని పేర్కొన్నారు. ప్రధాన ఆర్థిక నిపుణుల హెచ్చరికలను పట్టించుకోకుండా, తన ప్రజాదరణను పరీక్షించేందుకు ట్రంప్ సిద్ధంగా ఉన్నట్లు వెల్లడైంది.

సుంకాలను తగ్గించే చర్చలకు ఇక ఏ అవకాశమూ లేదని ట్రంప్ ప్రకటించిన తర్వాత, అమెరికా మార్కెట్లు సోమవారం తీవ్రంగా పడిపోయాయి. యూరోప్ మరియు ఆసియా మార్కెట్లలోనూ మంగళవారం నాటికి ఈ ప్రభావం కనిపించింది, వాటి షేర్లు ఎక్కువగా నష్టపోయాయి.యేల్ యూనివర్శిటీ బడ్జెట్ ల్యాబ్ అంచనాల ప్రకారం, ట్రంప్ విధించిన సుంకాలు 10 సంవత్సరాల్లో సుమారు 1.4 ట్రిలియన్ డాలర్ల నుండి 1.5 ట్రిలియన్ డాలర్ల వరకు పన్ను భారాన్ని పెంచుతాయి. ఇది ముఖ్యంగా తక్కువ ఆదాయ గల కుటుంబాలపై భారీ భారం మోపనుంది.

కెనడా మరియు మెక్సికోపై సుంకాలను ఫిబ్రవరిలోనే అమలు చేయాల్సి ఉంది. అయితే, అమెరికా యొక్క ప్రధాన వాణిజ్య భాగస్వాములతో చర్చలు జరపడానికి ట్రంప్ 30 రోజుల పాటు ఆలస్యం చేసేందుకు అంగీకరించారు. ఈ సుంకాలకు అధికారిక కారణం డ్రగ్ ట్రాఫికింగ్ మరియు అక్రమ వలస సమస్యలను పరిష్కరించడమేనని చెప్పారు. కెనడా మరియు మెక్సికో ఈ అంశాల్లో పురోగతి సాధించామనే వాదన వినిపిస్తున్నాయి. అయితే, ట్రంప్ అభిప్రాయం ప్రకారం, అమెరికా వాణిజ్య లోటు తీరే వరకు ఈ సుంకాలు ఎత్తివేయరు. కానీ, రాజకీయ కాలపట్టికలో ఈ సమస్యకు పరిష్కారం దొరకడం అత్యంత అసంభవం.

అమెరికా ఆర్థిక వ్యవస్థ నష్టపోతే, ఈ సుంకాలు తాత్కాలికంగానే ఉండొచ్చు. కానీ, ట్రంప్ మరిన్ని సుంకాలను యూరోపియన్ యూనియన్, ఇండియా, కంప్యూటర్ చిప్స్, ఆటోలు మరియు ఔషధాలపై కూడా విధించే అవకాశం ఉంది. ఆయన తీసుకుంటున్న అప్రత్యక్ష నిర్ణయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అస్థిరతను పెంచుతున్నాయి, తద్వారా ప్రజలు భవిష్యత్తులో ఏమి జరుగుతుందో ఊహించలేని పరిస్థితి నెలకొంది.

ట్రంప్ ప్రభుత్వం చైనాపై బహిరంగంగా ఆర్థిక దాడి చేసింది. బిలియన్ల డాలర్ల విలువైన చైనా ఉత్పత్తులపై అధిక సుంకాలు విధించి, చైనా వ్యాపారాలను దెబ్బతీయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లింది. కానీ, దీనికి ప్రతిస్పందనగా చైనా కూడా అమెరికా ఉత్పత్తులపై సుంకాలు విధించింది, తద్వారా అమెరికన్ రైతులు మరియు పరిశ్రమలు నష్టపోయారు. అమెరికా మార్కెట్పై ఆధారపడి ఉన్న చైనా కంపెనీలు నష్టపోయాయి.అమెరికాకు ఎగుమతులు తగ్గడంతో, చైనా జిడిపి వృద్ధి రేటు కాస్త మందగించింది.చైనా స్థానంలో భారత్, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాలు దిగుమతిదారులుగా మారాయి.కెనడా కూడా అమెరికా మార్కెట్పై ఎక్కువగా ఆధారపడి ఉండటంతో, దిగుమతులు తగ్గాయి.స్టీల్, అల్యూమినియం పరిశ్రమలపై ప్రభావం పడింది.కెనడా ప్రభుత్వం కూడా కొన్ని అమెరికా ఉత్పత్తులపై ప్రతిస్పందనగా సుంకాలను విధించింది. మెక్సికో ఆర్థిక వ్యవస్థలో కూడా అనిశ్చితి పెరిగింది. స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై అధిక సుంకాలను విధించడం ద్వారా ట్రంప్, యూరోపియన్ దేశాలతో వాణిజ్య సంబంధాలను కూడా చెడగొట్టుకున్నారు . ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ట్రంప్ విధానాలను తీవ్రంగా విమర్శించాయి.

ట్రంప్ సుంకాల ప్రభావం కేవలం అమెరికా, చైనా, కెనడా, మెక్సికో మాత్రమే కాకుండా మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. ప్రపంచ వాణిజ్యం మందగించింది.దేశాలు తమ ఉత్పత్తులను మళ్లీ విభజించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.సరఫరా గొలుసులో మార్పులు జరిగాయి.అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఒత్తిడి పెరిగింది.

భారతదేశంపై ట్రంప్ సుంకాల ప్రభావం మిశ్రమంగా ఉంది. కొన్ని పరిశ్రమలకు లాభం కలిగితే, మరికొన్నికి నష్టం జరిగింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కారణంగా, కొన్ని కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను భారత్కు మార్చాయి.భారతీయ పరిశ్రమలకు కొత్త అవకాశాలు లభించాయి.భారత్కు పర్యాయ మార్గంగా కొన్ని అమెరికా కంపెనీలు తమ ఉత్పత్తులను మార్చాయి.ఇంకో కోణం నుండి గమనిస్తే ప్రపంచ ఆర్థిక మందగమనం వల్ల భారతీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడింది.భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఏర్పడింది. అమెరికా విదేశీ పెట్టుబడుల విషయంలో మరింత కఠినంగా వ్యవహరించడం వల్ల, భారతీయ కంపెనీలకు ఆటంకాలు ఏర్పడ్డాయి.

అమెరికా పరిశ్రమలను రక్షించాలనే ఉద్దేశంతో మొదలైన ఈ ట్రంప్ విధానం, వాణిజ్య యుద్ధాన్ని ప్రేరేపించింది.అమెరికా, చైనా, కెనడా, మెక్సికోతో పాటు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించింది.భారతదేశానికి కొన్ని అవకాశాలు లభించినప్పటికీ, ప్రపంచ స్థాయిలో అస్థిరత పెరగడం వల్ల కొన్ని నష్టాలూ తప్పలేదు.భవిష్యత్తులో, దేశాలు స్వయం సమృద్ధిని పెంచుకునేందుకు కొత్త విధానాలను అవలంబించాల్సిన అవసరం ఉంది.

అంతర్జాతీయంగా స్థిరతను కోల్పోయేలా ట్రంప్ అనేక ఒప్పందాలను రద్దు చేశారు. ఒబామా హయాంలో కుదిరిన ఈ ఒప్పందాన్ని ట్రంప్ మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలను పెంచింది. ప్రపంచ దేశాలు కలిసికట్టుగా వాతావరణ మార్పులను అరికట్టేందుకు తీసుకున్న చర్యల్లో అమెరికా వెనుకడుగు వేసింది. దీంతో, యూరోపియన్ దేశాలు అమెరికాను అప్రతిష్ఠపర్చాయి. కోవిడ్–19 మహమ్మారి సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పట్ల నమ్మకం కోల్పోయినట్లు చెబుతూ, అమెరికాను ఆ సంస్థ నుంచి బయటకు తీసుకువచ్చారు. ఇది ఇతర దేశాలకు అమెరికా అంతర్జాతీయ సహకారానికి విలువ ఇవ్వదనే సంకేతాలను పంపింది.

ట్రంప్ పాలనలో అమెరికా తన సుదీర్ఘ మిత్రబంధాలను సైతం దెబ్బతీశింది.నాటో దేశాలతో విభేదాలు కూడా ట్రంప్ అధ్యక్షతలోనే తలెత్తాయి. అమెరికా రక్షణ ఖర్చును ఇతర నాటో దేశాలు ఎక్కువగా భరించాలని డిమాండ్ చేస్తూ, ట్రంప్ ఒత్తిడి తీసుకొచ్చారు. ఇది జర్మనీ, ఫ్రాన్స్, యుకే వంటి దేశాలను అసంతృప్తి కలిగించింది. దక్షిణ కొరియా, జపాన్తో సంబంధాలను గమనిస్తే, అమెరికా మిలిటరీ రక్షణ ఖర్చులను పెంచాలని డిమాండ్ చేస్తూ, ట్రంప్ దక్షిణ కొరియా మరియు జపాన్పై ఒత్తిడి తెచ్చారు. ఇది ఆ దేశాల్లో అమెరికాపై నమ్మకాన్ని దెబ్బతీసింది.

ట్రంప్ విధానాల వల్ల చాలా దేశాలు అమెరికాను నమ్మలేని స్థితికి చేరాయి. ట్రంప్ అధ్యక్ష పదవి నడుస్తున్నంత కాలం, రష్యా ప్రభుత్వంపై తక్కువ ఒత్తిడి ఉండటంతో, ఇతర దేశాలు అమెరికాను అనుమానంగా చూడడం ప్రారంభించాయి. ట్రంప్ భారతదేశంపై కూడా పలు ఆంక్షలను విధించడంతో, భారత ప్రభుత్వం అమెరికాతో వాణిజ్య సంబంధాలను పునఃపరిశీలించాల్సి వచ్చింది.

ట్రంప్ ను వారెన్ బఫెట్ లాంటి వారు కూడా ఈ విషయంలో విమర్శించారు కూడా. ట్రంప్ అధ్యక్షుడు అయినప్పటి నుండి భారతీయ రూపాయి విలువ కూడా గణనీయంగా పడిపోతూ ఉంది. ఇంకోపక్క బ్రిక్స్ దేశాలు కూడా డాలర్ కు ప్రత్యామ్నాయ కరెన్సీ కోసం చూస్తూ ఉన్నాయి. ట్రంప్ విధానాల కారణంగా, చైనా, యూరోప్ మరియు ఇతర ఆసియా దేశాలు పరస్పర వాణిజ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాయి. ట్రంప్ విధానాల కారణంగా, చైనా, యూరోప్ మరియు ఇతర ఆసియా దేశాలు పరస్పర వాణిజ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నించాయి.

ట్రంప్ తన మాటల్లో ద్వేషభావాన్ని ప్రదర్శించడం, ఇతర దేశాలను కించపరచడం వంటి చర్యల వల్ల, అంతర్జాతీయ స్థాయిలో అమెరికా ప్రతిష్ఠ దెబ్బతింది.మెక్సికన్లను “అపరాధులుగా” అభివర్ణించడం, ముస్లింలు ఎక్కువగా ఉన్న దేశాలపై వీసా నిషేధాలు విధించడం, యూరోపియన్ నాయకులను సూటిగా విమర్శించడంబీ ఇటువంటి ఈ చర్యల వల్ల ప్రపంచ దేశాల్లో ట్రంప్ పట్ల ద్వేషం పెరిగింది.

ఈ పరిణామాలను గమనిస్తే , ఎప్పటి నుండో సూపర్ పవర్ గా పేరు పొందిన అమెరికా ట్రంప్ దూకుడు వల్ల ఇప్పుడు అన్ని దేశాలకు దూరమై ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం కూడా దగ్గర్లోనే కనబడుతూ ఉంది. అమెరికా పేరుతో ట్రంప్ చేస్తున్న దుందుడుకు చర్యలు అమెరికాకు కూడా పెద్ద లాభించేలా కనిపించడం లేదు. మిగిలిన దేశ పౌరుల ఆదాయంతో తన ఆదాయాన్ని పెంచుకునే అమెరికా ఇప్పుడు ట్రంప్ తరహా నాయకుడి వల్ల పూర్తిగా ప్రపంచానికే శత్రువుగా మారిపోయి పద్మవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడిలా మారే సూచనలు కూడా ట్రంప్ దూకుడు వల్ల కనిపిస్తూ ఉన్నాయి. మొత్తం మీద ట్రంప్ దూకుడు దీర్ఘకాలికంగా చూస్తే అమెరికాకు కూడా పెద్దగా లాభించే చర్యలు కావనే అనుకోవచ్చు.

# పేట్రేగిపోతున్న లైంగిక హింస - అదుపుచేయలేని కాషాయ పార్టీ

- సాక్షాత్తు కేంద్ర మంత్రి రక్షా ఖడ్సే కుమార్తె కూ తప్పని హింస
- కన్నడ పూర్వ యంపీ ప్రజ్వల్ రేవణ్ణ సైతం ఈ తరహా కేసులు
- 34 మంది కొరియన్లు లైంగికంగా వాడుకున్న ఓవర్సీస్ బీజేపీ అధ్యక్షుడు బాలేష్ ధన్కర్
- మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను కనీసం ఖండించని నాయకులు
- ద్వేషం అసూయ అజ్ఞానం అవిద్య అవివేకం కారణమనుకోలేం

డా. ముచ్చుకోట సురేష్ బాబు
9989988912



కేంద్ర మంత్రి రక్షా ఖడ్సే కుమార్తె తో పాటు ముగ్గురు అమ్మాయిలను శివరాత్రి ఉత్సవాల్లో లైంగిక వేధింపులకు గురయ్యారని జల్గావ్ జిల్లాలో స్వయంగా మంత్రి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేశారు, బీజేపీ మాజీ ముఖ్యమంత్రి యెడ్యూరప్ప 82 ఏళ్ళ వయస్సులో లైంగిక వేధింపులు గురిచేసిన కేసులో నిందితుడిగా ఉన్నారు. మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు పూర్వ యంపీ ప్రజ్వల్ రేవణ్ణ అనేకమంది మహిళల్ని మానభంగం చేసిన కేసులో నిందితుడు. మధ్యప్రదేశ్ లో లైంగిక వేధింపులకు గురైన ముగ్గురు మైనర్ బాలికలు ఆత్మహత్య చేసుకున్నారు. హర్యానాలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తను చంపి సూట్ కేసులో పడేసారు. దేశంలో మహిళలపై అకృత్యాలు గతంలో జరిగాయి, ఇప్పుడు అంతకన్నా ఘోరంగా జరుగుతున్నాయి. గత రెండు మూడు సంవత్సరాలుగా మతం పేరుతో, వర్గం పేరుతో మహిళలపై దాడులు హింస అత్యాచారాలు హత్యలు మితిమీరి పోయాయి. మార్పు ఇంటి నుంచి మొదలవ్వాలి. ద్వేషం అసూయ అజ్ఞానం అవిద్య అవివేకం మెండుగా ఉన్న వారు అధికారంలో ఉన్నప్పుడు సమస్యకు పరిష్కారం దొరకదు.

నిత్యం ఎక్కడో ఒక చోట మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ఎన్ని చట్టాలు ఉన్నా, అనేక కారణాలతో తప్పించుకుంటున్నారు. ఉన్నవ్లో హత్రాస్ లో దళిత మహిళలను మానభంగం చేసి హత్య చేశారు. మణిపూర్ లో మహిళలను నగ్నం గా ఊరేగించి హత్య చేశారు, బిల్కిస్ బానో గ్యాంగ్ రేప్ చేసిన వారికి క్షమాభిక్ష ప్రకటించారు, దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన రెసిలర్ల పై లైంగిక వేధింపులకు గురిచేసిన వారిని అందలమెక్కించిన ఘనత మనది. 34 మంది కొరియన్లు లైంగికంగా వాడుకున్న బాలేష్ ధన్కర్ ఓవర్సీస్ బీజేపీ అధ్యక్షుడు. మహిళలు స్కర్టులు వేయడంతో అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఒక పెద్దాయన అంటారు. సభ్యసమాజం గౌరవించేలా మహిళల వస్త్రధారణ ఉండాలని ఒకాయన అంటాడు. బేటీ బచావో బేటీ పడావో నిధుల్లో సైతం 455 కోట్లు బొక్కేశారు. స్త్రీల సంక్షేమం కేవలం నినాదాలకే పరిమితమైనది. స్త్రీలపై హింస రోజు రోజుకు పెరుగుతోంది. స్త్రీల పవిత్రతకు శీలాన్ని ముడిపెడుతూ సమాజం ఇచ్చిన ప్రాముఖ్యమే ఇటువంటి దాడులకు, భావజాలానికి కారణం. సాహిత్యంలో, సినిమాల్లో కూడా కూడా మహిళల పవిత్రతకు శీలంతో ముడిపెట్టారు. స్త్రీని అణచివేయాలంటే వారి లైంగికత, శరీర భాగాలపై దాడి చేయడమే వారికి సులభంగా దొరికే ఆయుధం. మహిళను ఒక లైంగిక వస్తువుగా, రంగు, అందం తో పోల్చి చూస్తారు. మహిళ అంటే అందం, పురుషుడు అంటే డబ్బు, అధికారానికి ప్రతిబింబంగా చూసినంత వరకు ఈ ధోరణి మారాలి. ఒకవైపు స్త్రీ దేవత అనే సంస్కృతికి పరిరక్షకులం అని చెప్పుకుంటూ , మరో వైపు స్త్రీని అవమానించడం విరుద్ధ విలువలు ప్రతిబింబిస్తుంది. ఏడాది వయసు న్న చిన్నారి నుంచి ముసలి అవ్వ కూడా అత్యాచారం నుంచి తప్పించుకోలేని పరిస్థితి. సినిమాలల్లో సీరియళ్లలో పెడధోరణలు ఎక్కువైపోయాయి. బూతు కంటెంట్ ఉన్న సినిమాలు కాసుల వర్షం కురిపించడం ఎలా ఉన్నా సమాజంపై ప్రభావం చూపుతున్నాయి. మన భాష మన వ్యవహారం చూస్తే కేవలం అనుకరణ తప్ప సంస్కారానికి విలువలకు ఎప్పుడో మడత పెట్టాము. చట్ట సభలు వ్యవస్థల్ని దిశా నిర్దేశం చేస్తాయి, ప్రజా ప్రతినిధులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. కర్ణాటక అసెంబ్లీలో బీజేపీ సభ్యులు నీలి చిత్రాలు తిలకించడం, గౌరవ ఎంపీ వివస్త్రుడై సంభాషిస్తున్న విషయాన్ని పదే పదే చూపించడం. కుర్చీలు మడత పెట్టమని ఒక పెద్దాయన మాట్లాడడం, నాల్గవ పెళ్లానిగా రా అని పిలవడం చూస్తుంటే విలువలు నశించిపోతున్నాయి. కారణమేదైనా మని షి వావి వరసలు పరచిపోతున్నాడు. తప్పెవరిది అని ఒకరి నొకరు నిందించుకోవడం కాకుండా, వ్యవస్థ మొత్తంగా ఆలోచించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను కనీసం ఖండించని నాయకులను ఏమనాలి ? చట్ట సభల్లోకి వెళ్తున్న వారి ఆలోచనలు మారాలి. ఒక మహిళ చెప్పే అభిప్రాయాన్ని ఖండించేందుకు ఆమె లైంగికత, లైంగిక సంబంధాలను చర్చలోకి తెస్తున్నారు. ఈ ధోరణి ఎప్పటి నుంచి మొదలైంది? దీని వల్ల మహిళల పై, వారి కుటుంబాలకు కలిగే మానసిక ప్రభావం ఎలా ఉంటుంది?ఒక మహిళ మాట్లాడే అంశాన్ని పూర్తిగా పక్కకు పెట్టి, ఆమె కుటుంబ నేపథ్యం, లైంగికత, ఆఖరుకు మరణించిన కుటుంబ సభ్యుల గురించి కూడా ట్రోల్స్ ద్వారా అవమానపరిచి, బెదిరించి గొంతులను అణచివేసేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. గత నాలుగేళ్లుగా మరింత పెరిగింది. స్త్రీల పక్షాన మాట్లాడే మహిళలను కించపరుస్తూ మాట్లాడుతున్నారు. మీకు కుటుంబాలు లేవు, సంసార స్త్రీలు కారు. కుటుంబాలు కూల్చుతారు. విలువలు లేవు అని అంటూ దూషిస్తున్నారు. ట్రోలర్స్ దృష్టిలో విలువలంటే దూషించడం, అవమానించడమా? టెక్ ఫాగ్ అనే యాప్ ద్వారా అధికారంలో ఉన్న పార్టీ కొంతమంది ప్రముఖులు, మహిళా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తోందని ఇటీవల వైర్ పత్రిక ప్రచురించిన కథనం లో పేర్కొంది. ముఖ్యంగా పాలక పక్షానికి అనుకూలంగా లేని మహిళా జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుంటోందని, దీని ద్వారా వారిని అవమానపరిచి, వేధించడమే లక్ష్యమని వైర్ కథనం చెబుతోంది. ఈ దాడులను చాలా వరకు ధ్రువీకరణ కాని అకౌంట్ల ద్వారా చేస్తున్నట్లు తేల్చింది. ఇలా లక్ష్యం చేసుకోవాలనుకునే వ్యక్తుల మతం, లింగం, లైంగిక ఆసక్తులు, భాష, వయసు, రాజకీయ అనుబంధం. కొన్ని సార్లు ఆ వ్యక్తుల చర్మం రంగు, ఆఖరుకు వారి రొమ్ము పరిమాణాన్ని కూడా వారి డేటాబేస్లో పొందుపరిచి అవసరమైనప్పుడు అన్ని విధాలా వేధింపులకు పాల్పడుతూ ఉంటారు. కొన్ని వేల అకౌంట్ల నుంచి వేధింపులకు గురయ్యేలా చేస్తారు. దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ నెహ్రూల పైనే, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ పైన పుంఖాను పుంఖాలుగా చరిత్రను వక్రీకరించి వక్రభాష్యం చెబుతున్న వీడియోలు అనేకం. ఇలాంటి వీడియోలను పని పాట లేని ఇంకిత జ్ఞానం లేని సన్యాసులు ప్రతి రోజు పంపుతుంటారు. జనవరి 2021 నుంచి మే వరకు వైర్ నిర్వహించిన పరిశోధనలో మహిళా జర్నలిస్టులు చేసిన ట్వీట్లు 4.6 మిలియన్ సమాధానాలు రాగా, అందులో 18% అంటే 8 లక్షలకు పైగా సమాధానాలు టెక్ ఫాగ్ నిర్వహిస్తున్న అకౌంట్ల నుంచి వస్తున్నట్లు తేలింది. అందులో 67% సమాధానాలు అవమానకరంగా, వేధింపులతో కూడుకుని ఉన్నాయి. సోషల్ మీడియాలో కనిపిస్తున్న ధోరణి, సమాజం సాధించిన అభ్యుదయాన్ని నాలుగు దశాబ్దాల వెనక్కి లాక్కుని వచ్చినట్లు అనిపిస్తుంది. టెక్నాలజీ సాయంతో 30 ట్వీట్లను ఒక్కరోజులో లక్ష ట్వీట్లు గా మార్చే కొన్ని శక్తులు అభ్యుదయ వాతావరణాన్ని నాశనం చేస్తున్నాయి. ఇది కచ్చితంగా అధికారిక శక్తుల సహాయంతో జరుగుతున్న పని. నిజానికి సమాజం మారలేదు. ఇది కొన్ని వర్గాలు, టెక్నాలజీ ద్వారా వారి నమ్మకాలను సమాజంలో నాటేందుకు చేస్తున్న ప్రయత్నం. వేధింపులకు పాల్పడే వారి భాషకు, ఆలోచనలకు మూలం ఎక్కడ, ఏ ధర్మం మనిషిని, మహిళలను అవమానపర్చమని చెబుతోంది. వేధింపులకు వ్యతిరేకంగా చర్యలు తీసుకున్న నాడే వాటిని అరికట్టడం సాధ్యం అవుతుంది. వేధింపులతో కూడిన పోస్టులు, ట్వీట్ల పై చర్య తీసుకునే విధంగా ఐటీ చట్టాలు కూడా రూపొందించాలి.

సూర్య
విజయవాడ
గురువారం
6 మార్చి 2025



# ఇక అగ్రరాజ్యంలో కరెంటు కోతలు

- ఒంటారియో - స్టార్లింక్ల డీల్ రద్దు ఫలితం
- ట్రంప్ సుంకాలపై తీవ్రంగా స్పందిస్తున్న కెనడా నేతలు
- ఆర్థికంగా దెబ్బతీయాలని చూసే ఏరుబోమని డగ్ ఫోర్డ్ హెచ్చరికలు

కెనడా : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి మిత్రులు, శత్రువులు అని తేడా లేకుండా అందరిపైనా సుంకాల మోత మోగిస్తున్నారు పొరుగుదేశం కెనడా పైనా 25 శాతం టారిఫ్ విధించారు. దీంతో ఆ దేశం నుంచి స్పందన వచ్చింది. యూఎస్ పై ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ తీవ్ర హెచ్చరికలు చేశారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని స్టార్లింక్తో ఉన్న 100 మిలియన్ డాలర్ల డీల్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

కెనడాపై ట్రంప్ విధించిన 25 శాతం సుంకాలు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. కెనడా ఇంధన ఎగుమతులపై 10 శాతం టారిఫ్ ఉంది. ఈ నిర్ణయాలు కెనడా నేతలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. తాము ఆర్థికంగా దెబ్బతింటుంటే చూస్తూ కూర్చోబోమని డగ్ ఫోర్డ్ తేల్చిచెప్పారు. "వారు ఒంటారియోను ధ్వంసం చేస్తుంటే.. చూస్తూ ఊరుకోను. చిరునవ్వుతోనే చేయాల్సిందంతా చేస్తాను. కరెంట్ కోతలు విధిస్తాను. ఒంటారియోతో స్టార్లింక్కు ఉన్న 100 మిలియన్ డాలర్ల ఒప్పందాన్ని రద్దు చేస్తున్నాను. అది పూర్తయింది. ఆయన (ట్రంప్ను ఉద్దేశించి) కెనడా ప్రజలను తక్కువ అంచనా వేస్తున్నారు. మా స్టోర్ల నుంచి యూఎస్ ఆల్కహాల్ను తొలగించాలని యోచిస్తున్నాం" అని ఫోర్డ్ వెల్లడించారు.

అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే వెళ్తున్నాయి. కెనడాకు చెందిన ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, హైడ్రోపవర్, సహజవాయువు, ఎలక్ట్రిసిటీపై యూఎస్ ఆధారపడింది. "వారు మా ఇంధనంపై ఆధారపడ్డారు. వాళ్లు కూడా నొప్పి భరించాలి" అని ఫోర్డ్ వ్యాఖ్యలు చేశారు. చిరకాల మిత్రదేశంపై ట్రంప్ అసలు సుంకాలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. "సన్నిహిత మిత్రులు, పొరుగువారిపై ఎందుకు దాడి చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కెనడాపై సుంకం అంటే అమెరికన్లపై పన్ను విధించడం కిందికే వస్తుంది" అన్నారు. ఇక, స్టార్లింక్ డీల్ కింద తొలుత 15వేల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు ఇంటర్నెట్ సదుపాయం అందించాల్సి ఉంది.



# వీడియో కాన్ఫరెన్సింగ్‌తో ఉద్యోగాల సృష్టి

- 21వ శతాబ్దపు ప్రపంచ అవసరాలు తీర్చేది మనమే
- విద్య, నైపుణ్యాలు, ఆరోగ్య సంరక్షణ పెట్టుబడి దృష్టి పెట్టాలి
- 2014 నుండి 3 కోట్ల మందికి పైగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చాం
- త్వరలో వెయ్యి ఐటీఐ ఇన్స్టిట్యూట్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం
- పోస్ట్-బడ్జెట్ వెబ్‌నార్‌లో ప్రధానమంత్రి ప్రసంగం



న్యూఢిల్లీ : ప్రజలు, ఆర్థిక వ్యవస్థ మరియు ఆవిష్కరణలలో పెట్టుబడి- ఇది అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క రోడ్మ్యాప్ను నిర్వచించే థీమ్. ఈ ఏడాది బడ్జెట్ లో దీని ప్రభావం చాలా పెద్ద ఎత్తున కనిపిస్తోందన్నారు ప్రధాని మోడీ పోస్ట్-బడ్జెట్ వెబ్ నార్ లో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ... ఈ బడ్జెట్ భారతదేశ భవిష్యత్తుకు బ్లూప్రింట్‌గా ఉద్భవించింది. పెట్టుబడుల్లో మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో, ప్రజలు, ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తున్నాం. కెపాసిటీ బిల్డింగ్ మరియు టాలెంట్ నర్చర్ చేయడం దేశ ప్రగతికి పునాది రాయి అని మీ అందరికీ తెలుసు. అందువల్ల, ఇప్పుడు అభివృద్ధి యొక్క తదుపరి దశలో మనం ఈ రంగాలలో మరింత పెట్టుబడి పెట్టాలి. ఇందుకోసం భాగస్వాములైన మనమందరం ముందుకు రావాలి. ఎందుకంటే, దేశ ఆర్థిక విజయానికి ఇది అవసరం. మరియు అదే సమయంలో, ఇది ప్రతి సంస్థ యొక్క విజయానికి కూడా ఆధారం అని వ్యాఖ్యానించారు.

విద్య, నైపుణ్యాలు మరియు ఆరోగ్య సంరక్షణ అనే మూడు స్తంభాలపై ప్రజలలో పెట్టుబడి దృష్టి ఉంది. అనేక దశాబ్దాల తర్వాత భారతదేశ విద్యా వ్యవస్థ ఎంత పెద్ద పరివర్తన చెందుతోందో ఈ రోజు మీరు చూస్తున్నారు. జాతీయ విద్యా విధానం, ఐఐటీల విస్తరణ, విద్యావ్యవస్థలో సాంకేతికతను అనుసంధానం చేయడం, ఏఐని పూర్తి స్థాయిలో వినియోగించుకోవడం, పాఠ్యపుస్తకాల డిజిటలైజేషన్, 22 భారతీయ భాషల్లో లెర్నింగ్ మెటీరియల్స్ను అందుబాటులోకి తెచ్చే పని ఇలా ఎన్నో పెద్ద అడుగులు మిషన్ మోడ్లో కొనసాగుతున్నాయి. వీటి కారణంగానే నేటి భారత విద్యావ్యవస్థ 21వ శతాబ్దపు ప్రపంచ అవసరాలు మరియు పారామితులతో సరితూగుతోందన్నారు.

ప్రభుత్వం 2014 నుండి 3 కోట్ల మందికి పైగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చింది. 1 వేల ఐటీఐ ఇన్స్టిట్యూట్లను అప్గ్రేడ్ చేస్తామని, 5 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఏర్పాటు చేస్తామని ప్రకటించాం. యువత మన పరిశ్రమ అవసరాలను తీర్చగలిగేలా శిక్షణ ఇవ్వాలనేది మా లక్ష్యం. ఇందులో మన యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా ప్రపంచ నిపుణుల సహాయం తీసుకుంటున్నాం. ఈ ప్రయత్నాలన్నింటిలో మా పరిశ్రమ మరియు విద్యాసంస్థలు అతిపెద్ద పాత్రను కలిగి ఉన్నాయి. పరిశ్రమలు మరియు విద్యాసంస్థలు ఒకరి అవసరాలను మరొకరు అర్థం చేసుకుని నెరవేర్చుకోవాలి. యువత వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఉండటానికి అవకాశం పొందాలి, వారు బహిర్గతం కావాలి, ఆచరణాత్మక అభ్యాసానికి వేదిక కావాలి. ఇందుకోసం భాగస్వాములందరూ ఏకతాటిపైకి రావాలి. యువతకు కొత్త అవకాశాలు మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడానికి మేము పిఎం-ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రారంభించాము. ప్రతి స్థాయిలోనూ ఈ పథకంలో గరిష్ట పరిశ్రమలు పాల్గొనేలా మేము నిర్ధారించుకోవాలి.

ఈ బడ్జెట్లో అదనంగా 10 వేల మెడికల్ సీట్లను ప్రకటించాం. వచ్చే ఐదేళ్లలో మెడికల్ లైన్ లో 75 వేలు, డెబ్బై ఐదు వేల సీట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ ప్రాంతాల్లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, టెలి మెడిసిన్ సౌకర్యాలను విస్తరిస్తున్నారు. డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు మరియు డిజిటల్ హెల్త్కేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ద్వారా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను చివరి మైలు వరకు అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇది ప్రజల జీవితాల్లో ఎంత పెద్ద మార్పు తీసుకువస్తుందో మీరు ఊహించవచ్చు. దీనివల్ల యువతకు అనేక కొత్త ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. వాటిని ల్యాండ్ చేయడానికి మీరు సమానంగా వేగంగా పని చేయాలి. అప్పుడే బడ్జెట్ ప్రకటనల ప్రయోజనాలను మరింత ఎక్కువ మందికి అందజేయగలుగుతాం.

గత10 సంవత్సరాలలో, భవిష్యత్ ఆలోచనలతో ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడులు పెట్టడం కూడా మనం చూశాము. మీకు తెలుసా, 2047 నాటికి, భారతదేశ పట్టణ జనాభా సుమారు 90 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఇంత పెద్ద జనాభాకు ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ అవసరం. ఇందుకోసం రూ.లక్ష కోట్లతో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. ఇది పాలన, మౌలిక సదుపాయాలు మరియు ఆర్థిక స్థిరత్వంపై దృష్టి పెడుతుంది మరియు ప్రైవేట్ పెట్టుబడులు కూడా పెరుగుతాయి. మన నగరాలు సస్టైనబుల్ అర్బన్ మొబిలిటీ, డిజిటల్ ఇంటిగ్రేషన్ మరియు క్లైమేట్ రెసిలెన్స్ ప్లాన్‌కు ప్రసిద్ధి చెందుతాయి. మన ప్రైవేట్ రంగం, ముఖ్యంగా రియల్ ఎస్టేట్ మరియు పరిశ్రమలు ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణపై దృష్టి పెట్టాలి మరియు దానిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. అమృత్ 2.0 మరియు జల్ జీవన్ మిషన్ వంటి ప్రచారాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పని చేయాలి.

నేడు మనం ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడుల గురించి మాట్లాడుతున్నప్పుడు, పర్యాటక అవకాశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మన GDPకి పర్యాటక రంగం సహకారం 10 శాతం వరకు ఉండే అవకాశం ఉంది. ఈ రంగం కోట్లాది మంది యువతకు ఉపాధి కల్పించే అవకాశం ఉంది. అందుకోసం దేశీయ, అంతర్జాతీయ పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ఈ బడ్జెట్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. టూరిజంపై దృష్టి సారించి దేశవ్యాప్తంగా 50 గమ్యస్థానాలను అభివృద్ధి చేయనున్నారు.

ఈ గమ్యస్థానాలలోని హోటళ్లకు మౌలిక సదుపాయాల హోదా కల్పించడం ద్వారా, పర్యాటక సౌలభ్యం పెరుగుతుంది మరియు స్థానిక ఉపాధికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది. ముద్రా స్కీమ్ యొక్క పరిధిని హోమ్-స్టే కోసం కూడా విస్తరించారు. 'హీల్ ఇన్ ఇండియా' మరియు 'లాండ్ ఆఫ్ ది బుద్ధ' అనే ఈ ప్రచారం ద్వారా ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు ఆకర్షితులవుతున్నారు. భారతదేశాన్ని గ్లోబల్ లెవల్ టూరిజం మరియు వెల్‌నెస్‌హబ్‌గా మార్చేందుకు ఈ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ముగించారు ప్రధాని.

# లైవ్‌స్టాక్ హెల్త్ అండ్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్

- మరింత బలోపేతం
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం



న్యూఢిలీ: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈరోజు పశువుల ఆరోగ్యం మరియు వ్యాధి నియంత్రణ కార్యక్రమాన్ని రివిజన్‌కి ఆమోదించింది. ఈ పథకంలో నేషనల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్, ఎల్‌హెచ్‌డిసి మరియు పశు ఔషధి అనే మూడు భాగాలు ఉన్నాయి. LH&DC మూడు ఉప-భాగాలను కలిగి ఉంది అంటే క్రిటికల్ యానిమల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్ ఇప్పటికే ఉన్న వెటర్నరీ హాస్పిటల్స్ మరియు డిస్పెన్సరీల స్థాపన మరియు బలోపేతం - మొబైల్ వెటర్నరీ యూనిట్ మరియు జంతు వ్యాధుల నియంత్రణ కోసం రాష్ట్రాలకు సహాయం (ASCAD). పశు ఔషధి అనేది ఎల్‌హెచ్‌డిసిపి స్కీమ్‌కి జోడించబడిన కొత్త భాగం. పథకం యొక్క మొత్తం వ్యయం రెండు సంవత్సరాలకు రూ. 3,880 కోట్లు, అంటే 2024-25 మరియు 2025-26, ఇందులో రూ. పశు ఔషధి కాంపోనెంట్ కింద మంచి నాణ్యమైన మరియు సరసమైన జెనరిక్ వెటర్నరీ ఔషధం మరియు ఔషధాల విక్రయానికి ప్రోత్సాహకం అందించడానికి 75 కోట్లు. ఫుట్ అండ్ మౌత్ డిసీజ్, బ్రూసెల్లోసిస్, పెస్టే డెస్ పెటిట్స్ రుమినెంట్స్, సెరెబ్రోస్పానియల్ ఫ్లూయిడ్ (CSF), లంపి స్కిన్ డిసీజ్, మొదలైన వ్యాధుల కారణంగా పశువుల ఉత్పాదకత ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. ని అమలు చేయడం ద్వారా ఈ నష్టాలను తగ్గించడం ద్వారా వ్యాధులను తగ్గించడం ద్వారా రోగనిరోధక శక్తిని తగ్గించవచ్చు. మొబైల్ వెటర్నరీ యూనిట్ల ఉపభాగాల ద్వారా పశువుల ఆరోగ్య సంరక్షణను డోర్-స్టెప్ డెలివరీ చేయడానికి మరియు పిఎం-కిసాన్ సమృద్ధి కేంద్రం మరియు సహకార సంఘాల నెట్వర్క్ ద్వారా జెనరిక్ వెటర్నరీ మెడిసిన్- పశు ఔషధి లభ్యతను మెరుగుపరచడానికి కూడా ఈ పథకం మద్దతు ఇస్తుంది. ఈ విధంగా, టీకాలు వేయడం, నిఘా మరియు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా పశువుల వ్యాధుల నివారణ మరియు నియంత్రణలో ఈ పథకం సహాయపడుతుంది. అలాగే, ఈ పథకం ఉత్పాదకతను మెరుగుపరుస్తుంది, ఉపాధిని సృష్టిస్తుంది, గ్రామీణ ప్రాంతంలో వ్యవస్థాపకతను ప్రోత్సహిస్తుంది మరియు వ్యాధి భారం కారణంగా రైతుల ఆర్థిక నష్టాలను నివారిస్తుంది.

# 'శంభాజీ'ని చరిత్రకారులు పట్టించుకోలేదు



'ఛావా' చిత్రాన్ని వీక్షించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ జీవిత చరిత్రను చరిత్రకారులు సరిగ్గా పట్టించుకోలేదని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పేర్కొన్నారు. శంభాజీ జీవిత కథతో రూపొందిన 'ఛావా' చిత్రాన్ని వీక్షించిన ఆయన.. సినిమా చాలా బాగుందన్నారు. శంభాజీ ధైర్య సాహసాలను సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారని, యోధుల చరిత్రపై ఈ సినిమా నేటి తరానికి ఎంతో అవగాహన కల్పిస్తుందన్నారు. మరోవైపు మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును కీర్తిస్తూ మహారాష్ట్రకు చెందిన సమాజ్వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు అసీమ్ నజ్మీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా శంభాజీ మహారాజ్ ను వేధించిన ఔరంగజేబును ప్రశంసించడంపై అధికార కూటమి తీవ్ర స్థాయిలో మండిపడింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఆయనపై చర్యలకు పట్టుబట్టింది. ఈ క్రమంలో బడ్జెట్ సమావేశాలు ముగిసే (మార్చి 26) వరకు ఆయనపై సస్పెన్షన్ విధిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. ఔరంగజేబును కీర్తించిన సమాజ్ వాదీ పార్టీ ఎమ్మెల్యేను పార్టీ నుంచి బహిష్కరించాలని ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. ఆయనపై ఎస్పీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. యూపీ అసెంబ్లీలో యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ.. ఔరంగజేబు నాటి చర్యలను వివరించారు. సొంత తండ్రి షాజహాన్ ను ఆగ్రా కోటలో బంధించి.. కనీసం నీరు కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారని గుర్తుచేశారు.

# నితీశ్ మరో సారి కూటమి మారడం ఖాయం

## స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు



పాట్నా: రాజకీయ నాయకుడిగా మారిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ బీహార్ సీఎం నితీశ్ కుమార్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్ రాబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేస్తారు. కానీ అధికారం కోసం కూటమిని మారుస్తాడని జోష్యం చెప్పారు. మరో సారి సీఎం కావడానికి నితీశ్ కుమార్ ఏమైనా చేస్తాడని వ్యాఖ్యానించారు. పశ్చిమ చంపారన్ జిల్లాలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడైన ప్రశాంత్ కిశోర్ మాట్లాడారు. ఎన్నికలకు ముందు నితీశ్ ఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నా ఐదో టర్మ్ సీఎం కావడానికి మాత్రం ప్రజలు ఒప్పుకోరని చెప్పాడు. ఈ ఏడాది నవంబర్‌లో జరిగే ఎన్నికల తర్వాత నితీశ్ కుమార్ తప్ప ఎవరైనా సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయని ప్రశాంత కిశోర్ అంచనా వేశారు. కావాలంటే ఈ విషయాన్ని తాను రాసిస్తానని.. ఒక వేళ తాను తప్పని నిరూపణ అయితే నా రాజకీయ ప్రచారాలకు గుడ్ బై చెప్తానని ప్రశాంత్ కిషోర్ సవాలు సవాలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే సీఎం అభ్యర్థిగా నితీశ్ కుమార్‌ను ప్రకటించడానికి బీజేపీ అయిష్టతతో ఉందని, ఈ కారణంతో నితీశ్ ఎన్డీయే నుంచి బయటకు వస్తారన్న వార్తల నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ ఈ వ్యాఖ్యలు చేశారు. అతను బీజేపీతోనే కలిసి పోటీ చేస్తాడు. గతంలో కూడా అలాగే చేశాడని పీకే గుర్తు చేశారు. నితీశ్ కుమార్‌కు ప్రజాదరణ తగ్గుతున్న నేపథ్యంలో అతడిని ఎన్డీయేకి సీఎం అభ్యర్థిగా ప్రకటించడానికి బీజేపీ సంశయిస్తోంది. ఎన్డీయే అధికారంలోకి వస్తే నితీశ్ కుమార్‌ను ఐదేళ్ల పాటు సీఎంగా ఉంచుతామని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా ప్రకటించాలని పీకే సవాలు విసిరారు.అదే కనుక చేస్తే బీజేపీ సీట్లు గెలవడం కూడా కష్టమేనని ప్రశాంత్ కిషోర్ చెప్పుకొచ్చారు. సీఎం నితీశ్ కుమార్ మానసికంగా, శారీరకంగా రిటైర్ అయిపోయారని.. ఇది తాను చెబుతున్న మాట కాదని.. గతంలోనే బీజేపీ నాయకుడు సుశీల్ కుమార్ మోడీ అన్నారని పీకే గుర్తు చేశారు. నితీశ్ కుమార్ తీవ్రమైన మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని పీకే చెప్పారు. ప్రధాని మోడీ కాళ్లు మొక్కడం ద్వారా బీహార్ ప్రజల గౌరవాన్ని నితీశ్ తాకట్టుపెట్టాడని విమర్శించారు. బీహార్ను నితీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ కబంధ హస్తాల నుంచి విడిపించడమే జన్ సూరజ్ పార్టీ లక్ష్యమని ప్రశాంత్ కిశోర్ చెప్పారు.

# ప్రత్యేక విద్యా సంస్థలలో పెట్టుబడి పెట్టండి

- భారతీయ కార్పొరేట్లను కోరిన భారత ఉపాధ్యక్షుడు శ్రీ జగదీప్ ధంఖర్
- హిందూజా కళాశాలను డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మార్చే ప్రణాళిక
- 2030 నాటికి 1 మిలియన్ విద్యార్థులను శక్తివంతం చేయాలని లక్ష్యం




హైదరాబాద్: విద్యలో 75 సంవత్సరాల అద్భుతమైన ప్రయాణాన్ని గుర్తుచేస్తూ, హిందూజా గ్రూప్ తన ప్రధాన సంస్థ హిందూజా కాలేజ్ ఆఫ్ కామర్స్ ద్వారా భారతదేశ భవిష్యత్తును రూపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది, ఇది శరణార్థుల పిల్లల కోసం ఒక వినయపూర్వకమైన ప్రాథమిక పాఠశాలగా ప్రారంభమైంది. నేడు 6000 మందికి పైగా విద్యార్థులతో, హిందూజా కళాశాల ఇప్పుడు డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారే దిశగా ముందుకు సాగుతోంది. ఈరోజు హిందూజా ఫౌండేషన్ ద్వారా గ్రూప్, రోడ్ టు స్కూల్ మరియు రోడ్ టు లైవ్లిహుడ్ వంటి కార్యక్రమాల ద్వారా భారతదేశం అంతటా 7,00,000 మందికి పైగా విద్యార్థులను పెంచుతోంది. 2030 నాటికి 1 మిలియన్ విద్యార్థులను శక్తివంతం చేయాలనే ప్రతిష్టాత్మక ప్రణాళికలతో, హిందూజా ఫౌండేషన్ విద్యను మార్పుకు ఉత్ప్రేరకంగా కొనసాగిస్తోంది మరియు 2047 నాటికి భారతదేశం యొక్క విక్షిత్ భారత్ అనే దార్శనికతకు కీలక సహకారిగా ఉంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధంఖర్ సహా ప్రముఖులు హాజరయ్యారు. మహారాష్ట్ర గవర్నర్ శ్రీ సి.పి. రాధాకృష్ణన్ కూడా గౌరవ అతిథిగా హాజరయ్యి విద్యా మరియు పాఠ్యేతర విజయాలకు అత్యుత్తమ విద్యార్థులను సత్కరించారు.

హిందూజా కళాశాల ద్వారా విద్యలో 75 సంవత్సరాల జ్ఞాపకార్థం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు మరియు ప్రముఖులను ఉద్దేశించి భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ మాట్లాడుతూ, "సనాతన దేశ సంస్కృతి మరియు విద్యలో భాగం కావాలి ఎందుకంటే అది సమ్మిళితత్వాన్ని సూచిస్తుంది మరియు దానిలో బాగా స్థిరపడవలసిన లేదా పాతుకుపోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. ప్రత్యేక సంస్థలను సృష్టించడానికి కార్పొరేట్ ఇండియా విద్యలో పెట్టుబడి పెట్టాలని కూడా ఆయన కోరారు. దాతృత్వ ప్రయత్నాలు వస్తుకరణ మరియు వాణిజ్యీకరణ తత్వశాస్త్రం ద్వారా నడపబడకూడదు. మన ఆరోగ్య సంరక్షణ మరియు విద్యా వ్యవస్థలు వీటితో సతమతమవుతున్నాయి. విద్య అనేది సమానత్వాన్ని తీసుకువచ్చే అత్యంత ప్రభావవంతమైన పరివర్తన యంత్రాంగం అని కూడా ఆయన అన్నారు. హిందూజా కళాశాల కేవలం డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారడంతోనే ఆగకుండా, ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా మారుతుందని ఆయన తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ మైలురాయిని ప్రతిబింబిస్తూ, హిందూజా ఫౌండేషన్ చైర్మన్ శ్రీ అశోక్ హిందూజా, "ఈ సంస్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారడానికి మరియు విద్యార్థుల సామర్థ్యాన్ని అనేక రెట్లు విస్తరించడానికి దీర్ఘకాలిక ప్రణాళికలతో పరిశ్రమ-విద్యా అంతరాలను తగ్గించడానికి తన నిబద్ధతను బలోపేతం చేస్తూ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని స్థాపించనుంది. కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ మరియు వెల్త్ మేనేజ్మెంట్లో కొత్త ప్రోగ్రామ్లను, క్లైమేట్ ఫైనాన్స్ మరియు ఎగుమతి-దిగుమతి నిర్వహణలో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది." విద్యలో సనాతన సూత్రాలను ప్రవేశపెట్టడాన్ని పరిశీలించాలని అశోక్ హిందూజా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సూచనకు అంగీకరిస్తూ ఉపరాష్ట్రపతి "సనాతన సమ్మిళితత్వాన్ని ప్రోత్సహిస్తుంది" అని అన్నారు. హిందూజా ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ పాల్ అబ్రహం మాట్లాడుతూ, "అత్యాధునిక మౌలిక సదుపాయాలు మరియు ఆధునిక సౌకర్యాలతో కూడిన అత్యాధునిక, బహుళ అంతస్తుల సౌకర్యాన్ని నిర్మించడానికి హిందూజా కళాశాల పునరాభివృద్ధి చెందుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 2028 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. డిజిటల్ ఔట్రీచ్ మరియు ప్రోగ్రామింగ్ కోసం విస్తృత అవకాశాల కోసం మెరుగైన సామర్థ్యాలను సృష్టించడానికి కొత్త సౌకర్యం కళాశాల యొక్క భౌతిక సామర్థ్యాన్ని మూడు రెట్లు పెంచుతుందని మేము ఆశిస్తున్నాము."

హిందూజా కళాశాల 30 కంటే ఎక్కువ విద్యా కార్యక్రమాలను అందిస్తుంది మరియు 2023-24లో ఎన్ఏఏసి ఏం గుర్తింపును సాధించింది. 2022లో స్వయంప్రతిపత్తి హోదా పొందిన ఈ కళాశాల, విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలతో సన్నద్ధం చేయడానికి జాతీయ విద్యా విధానం 2020తో జతకట్టింది.

# భూమి మీదకు ఎప్పుడొస్తామో తెలియదు

- సునీత విలియమ్స్ సన్సేషనల్ కామెంట్స్
- అంతరిక్ష యాత్రను రాజకీయం చేసేందుకు ట్రంప్, మస్క్ యత్నాలు
- అయినా మాకు రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ



న్యూఢిల్లీ: నెలల తరబడి అంతరిక్షంలో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, విల్మోర్‌లు తాము భూమి మీదకు ఎప్పుడొస్తామో స్పష్టత లేదన్నారు. 6 రోజుల ప్రయాణం కాస్తా తొమ్మిది నెలలు కావస్తున్నా.. తమకు ఎలాంటి ఆందోళనలు లేవన్నారు. అయితే.. తమ రాక ఆలస్యం అవుతున్న కొద్దీ.. దేశ ప్రజల్లో ఆందోళనలు, కలవర పాటు పెరిగిపోతుందని అంగీకరించారు. అనుకోని పరిస్థితుల్లో ఐఎస్ఐలో చిక్కుకుపోయిన వారిని బైడెన్ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్న వ్యాఖ్యలపై ఇద్దరు వ్యోమగాలు స్పందించారు. అంతరిక్ష కేంద్రం నుంచే మీడియాతో మాట్లాడిన వ్యోమగాములు.. అనేక ఆసక్తికర అంశాలపై తమ అభిప్రాయాల్ని వెల్లడించారు.

వివిధ అంశాలపై మీడియా ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన సునీతా విలియమ్స్, బుచ్మోర్ విల్మోర్‌లు.. తాము భూమి మీదకు వచ్చే విషయంలో నెలకొన్న అనిశ్చితి చాలా కష్టమైన అంశం అని వ్యాఖ్యానించారు. నెలల తరబడి అంతరిక్ష కేంద్రంలోనే ఉంటున్న ఈ వ్యోమగాముల్ని, బైడెన్ పాలనలో పూర్తిగా వదిలేశారన్న వ్యాఖ్యలపై విల్మోర్ మాట్లాడారు. అవన్నీ రాజకీయ సంబంధమైనవని, వాటిపై స్పందించమని స్పష్టం చేశారు. వారి సుదీర్ఘ అంతరిక్ష యాత్రను రాజకీయం చేసేందుకు ట్రంప్, మస్క్ చేసిన ప్రయత్నాలకు తెలివిగా చెక్ పెట్టేశారు. అవన్నీ రాజకీయాల్లో భాగమని, అవి జీవితంలో ఓ భాగమన్నారు. వాటికి ఈ అంశంలో రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని తాను అభిప్రాయపడుతున్న విల్మోర్ తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలపై తనకు ఎలాంటి సమాచారం లేదని తెలిపిన విల్మోర్.. మనందరికీ మిస్టర్ మస్క్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పట్ల అత్యంత గౌరవం ఉందన్న విల్మోర్.. మేము మా దేశానికి మద్దతు ఇస్తామని, మా దేశ నాయకులకు మద్దతు ఇస్తున్నాం, వారికి మేము కృతజ్ఞులం అంటూ.. వ్యాఖ్యానించారు. ప్రస్తుత ప్రణాళికల ప్రకారం.. 2030 చివరి నాటికి కాకుండా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని ముందుగానే మూసివేయాలని మస్క్ ఇటీవల సూచించారు. దానిపై స్పందించిన విల్మోర్.. మస్క్ సూచనను తోసిపుచ్చారు. మనం ఇప్పుడు మన అత్యున్నత దశలో ఉన్నామని, ఇలాంటి సమయంలో మనం నిన్క్రమించడం సరైన చర్య కాదని అభిప్రాయపడ్డారు.

జనవరిలో ట్రూత్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసిన ట్రంప్.. మాజీ అధ్యక్షుడు జో బిడెన్ పరిపాలన.. ఐఎస్ఐలో చిక్కుకున్న సునీత, విల్మోర్ లను విడిచి పెట్టిందంటూ వ్యాఖ్యానించారు. రాజకీయ కారణాల వల్ల వ్యోమగాములను అంతరిక్షంలో వదిలివేశారని మస్క్ సైతం పదేపదే ఆరోపించారు. ఫిబ్రవరిలో ట్విట్టర్ లో ఒక పోస్ట్ చేసిన మస్క్.. వ్యోమగాములను త్వరగా తిరిగి తీసుకువచ్చేందుకు తాను ముందుకు వచ్చానని వెల్లడించారు. కానీ.. బైడెన్ సర్కార్ నుంచి ఎలాంటి సహకారం లభించలేదని అన్నారు. ఈ విమర్శలపై బైడెన్ హయాంలో నాసా డిప్యూటీ అడ్మినిస్ట్రేటర్ గా పనిచేసిన పామ్ మెల్ రాయ్ స్పందించారు. నాసా ఉన్నతాధికారులకు మస్క్ నుంచి అలాంటి ఆఫర్ ఎప్పుడూ రాలేదని స్పష్టం చేశారు. విల్మోర్, సునీత విలియమ్స్..

గతేడాది జూన్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. బోయింగ్ సంస్థకు చెందిన స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో వారు అంతరిక్ష ప్రయాణం చేయగా.. తిరుగు ప్రయాణంలో సాంకేతిక సమస్యల కారణంగా వీరి ప్రయాణం వాయిదా పడుతూ వస్తుంది. వాహనం సురక్షితంగా ఉందో లేదో నిర్ధారించడానికి సుమారు వారం రోజుల పాటు జరిగిన చర్చలు, సమావేశాల్లో స్టార్ లైనర్ సురక్షితం కాదని నిర్ణయించారు. దాంతో.. ఈ జంట అక్కడే ఉండిపోగా.. మార్చి రెండో వారంలో వారిని స్పేస్ఎక్స్ మిషన్లో భూమి మీదకు తీసుకురానున్నారు. అప్పటికి వీరు దాదాపు 10 నెలలు అంతరిక్షంలో గడిచిపోతున్నాయి.

# నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి అన్యాయం

## తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్



చెన్నై: లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రంలోని భాజపా, ఇతర రాష్ట్రాల్లోని పార్టీల మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తుందన్నారు. దీన్ని అంగీకరించమని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 'నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఈ విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉంది. దీన్ని ఏమాత్రం అంగీకరించం. గత 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించాయి. ఈ క్రమంలో ప్రస్తుత జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలు విభజించడం సరికాదు. ఒకరి గెలుపు కోసం ఇంకొకరిని శిక్షించడం అన్యాయం. దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజకవర్గాల సంఖ్య తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి రాష్ట్రాల్లో ఆ సంఖ్య పెరిగినా సహించేది లేదు. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతాం. ప్రజా ప్రతినిధుల కొరత సాధారణ ప్రజలకు సమస్యే కాదు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, నాణ్యమైన విద్య, వైద్యం, రోడ్లు వంటి అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముందు వాటిపై దృష్టి సారించాలి' అని ప్రకటనలో పేర్కొన్నారు.

**కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి హిందీని తొలగించండి: స్టాలిన్**

లోక్సభ నియోజకవర్గాల పునర్విభజన ద్వారా తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాల్లో పార్లమెంట్ స్థానాలు తగ్గుతాయంటూ తమిళనాడు కొంతకాలంగా చెబుతోంది. ఈ వ్యాఖ్యలను కేంద్ర హోంమంత్రి అమిత్షా (Amit Shah) కొట్టిపడేశారు. అయినప్పటికీ దీనిపై పలు రాష్ట్రాల తమ ఆందోళనను వ్యక్తంచేస్తున్నాయి. ఇక, ఈ అంశంపై తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ (MK Stalin) బుధవారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అందులో 1971 జనాభాల లెక్కల ఆధారంగానే విభజన చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# యుద్ధమే కావాలంటే మేం రెడీ

- ట్రంప్ సుంకాలపై చైనా స్పందన
- ఇప్పటికే అమెరికా వాణిజ్య యుద్ధం మొదలుపెట్టింది
- చివరివరకు పోరాడటానికి తాము సిద్ధమేనని చైనా ప్రకటన



వాషింగ్టన్ : చైనా దిగుమతులపై 20 శాతం సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న చర్యలపై చైనా స్పందించింది. అమెరికా మొదలు పెట్టిన వాణిజ్య యుద్ధంలో చివరివరకు పోరాడటానికి తాము సిద్ధమేనని చైనా పేర్కొంది. "అగ్రరాజ్యం మాతో యుద్ధం చేయడానికి నిశ్చయించుకుంటే.. అది సుంకాల యుద్ధమైనా, వాణిజ్య యుద్ధమైనా మరే రకమైన యుద్ధమైనా చివరివరకు పోరాడడానికి మేము సిద్ధంగా ఉన్నాము" అని అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ప్రకటించింది. తమపై విధిస్తున్న టారిఫ్లకు ప్రతిగా అమెరికా ఉత్పత్తులపై తాము 10-15 శాతం సుంకాలు విధిస్తామని తెలిపింది. ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమరవాణాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే టారిఫ్లను (Tariffs on China) రెట్టింపు చేస్తున్నట్లు ట్రంప్ పేర్కొంటున్నప్పటికీ ఫెంటనిల్ సంక్షోభం దాని సొంత పనే అని డ్రాగన్ ఆరోపించింది. "ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకోవడానికి మేము చేస్తున్న ప్రయత్నాలను గుర్తించకుండా యూఎస్ తిరిగి మమ్మల్నే నిందిస్తోంది. సుంకాల పేరుతో ఒత్తిడి చేసి.. బ్లాక్మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తోంది. ఇంతకాలం వారికి సహాయం చేసినందుకు వారు మమ్మల్ని శిక్షిస్తున్నారు" అని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రపంచ దేశాలపై అమెరికా అనుసరిస్తున్న సుంకాలు, బెదిరింపు వ్యూహాలు తమపై ప్రభావం చూపవని తెలిపింది. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారం చేపట్టిన వెంటనే ట్రంప్ ప్రపంచదేశాలపై వాణిజ్య యుద్ధాన్ని ప్రకటించారు. తమతో వ్యాపారం చేస్తున్న దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగానే కెనడా, మెక్సికో, భారత్, చైనాలపై సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. యూఎస్ సుంకాలపై చైనా ప్రతీకార చర్యలకు దిగింది. అగ్రరాజ్యం నుంచి దిగుమతి అవుతున్న బొగ్గు, ద్రవీకృత సహజ వాయువుపై (ఎల్ఎన్జీ) 15 శాతం సుంకం విధిస్తున్నట్లు చైనా ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ముడి చమురు, వ్యవసాయ పరికరాలు, పెద్ద ఇంజిన్ల కార్లపై 10 శాతం సుంకాన్ని వసూలుచేయనున్నట్లు తెలిపింది. బుధవారం జరిగిన అమెరికా కాంగ్రెస్ సంయుక్త సెషన్లో ట్రంప్ మాట్లాడుతూ.. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు అమలుచేస్తామని వెల్లడించారు.

# 'సంబరాల ఏటిగట్టు'

## ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ కంప్లీట్




మెగా సుప్రీమ్ హీరో సాయిదుర్గతేజ్ 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్ బస్టర్ విజయాల తర్వాత, తన అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ సంబరాల ఏటిగట్టులో కంప్లీట్ న్యూ, యాక్షన్-ప్యాక్డ్ ఇంటెన్స్ రోల్‌లో కనిపించనున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన "కార్నేజ్" టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కెపి గ్రిప్పింగ్ విజన్‌తో SDT పాత్రను లార్జర్ దెన్ లైఫ్ మేనర్‌లో ప్రజెంట్ చేశారు. కార్నేజ్ వీడియో సాయిదుర్గతేజ్ ఇంటెన్స్ క్యారెక్టర్‌ని తెలియ జేస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మూవీ టీం ఇటీవలే రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ కొరియోగ్రఫీ చేసిన ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని భారీ సెట్‌లో పూర్తి చేశారు. చాలా రిస్క్‌తో కూడుకున్న ఈ ఫైట్ సీక్వెన్స్‌ని హీరో సాయిదుర్గతేజ్ చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేశారు. ఇది ప్రేక్షకులకు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతోంది. ప్రస్తుతం, టీం దినేష్‌మాస్టర్ కొరియోగ్రఫీలో ఒక లావిష్ సాంగ్‌ని చిత్రీకరిస్తోంది. ఈ పాటలో 1,000 మంది డ్యాన్సర్స్ కనిపించబోతున్నారు. ఇది రీసెంట్ టైమ్స్ లో షూట్ చేస్తున్న అదిరిపోయే సాంగ్స్‌లో ఒకటిగా నిలుస్తోంది. ?125 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న సంబరాల ఏటి గట్టు సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది.



## ఆ కసితోనే డాన్స్ నేర్చుకున్నా!

బాలీవుడ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే టాలీవుడ్ కి సుపరిచితమే. 'యారియాన్ 2' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన అమ్మడు అటుపై టాలీవుడ్ కి ప్రమోట్ అయింది. మిస్టర్ బచ్చన్ లో మాస్ రాజా రవితేజకి జోడీగా నటించింది. కానీ తొలి సినిమా ఫ్లాప్ ఇచ్చినా? నటిగా పాస్ అయింది. వచ్చిన అవకాశంతో ట్యాలెంటెడ్ గా నిరూపించుకుంది. దీంతో సొగసరికి మరో రెండు అవకాశాలు వరించాయి. ప్రస్తుతం 'కింగ్ డమ్', 'కాంత' చిత్రాల్లో నటిస్తోంది. తాజాగా అమ్మడు చిన్న నాటి సంగతుల్ని గుర్తు చేసుకుంది. చిన్నప్పుడు బొద్దుగా ఉండేదట. దీంతో టీనేజ్ కి వచ్చేసరికి బాగా లావుగా తయారైందట. అమ్మ డాన్స్ టీచర్ కావడంతో ఇతర పిల్లలతో పాటు తాను కూడా డాన్సు నేర్చుకునేదట. కానీ లావుగా ఉండటంతో డాన్సు సరిగ్గా చేయలేకపోయేదట. దీంతో తోటి పిల్లలు చూసి ఎగతాళి చేసేవారట. ఆ మాటలకు కోపం, ఏడుపు తన్నుకొచ్చేదట. దీంతో ఎలాగైనా మంచి డాన్సర్ కావాలని ఓ లక్ష్యంతో డాన్సు నేర్చుకున్నట్లు తెలిపింది. అలాగే కెరీర్ లో ఓ చేదు జ్ఞాపకంగా దాచుకోకుండా చెప్పేసింది. కాలేజీకి నడుచుకుంటూ వెళ్తుండగా క్యాంటీన్ ముందు బురదలో జారి పడిందట. దీంతో అందరూ చూసి పగలబడి నవ్వుకున్నారట. ఆ సంఘటన గుర్తుకు వచ్చినప్పుడల్లా చాలా అసౌకర్యంగా ఫీలవుతుందట.



## సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు

### మార్చి 7న రీరిలీజ్



'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాని మార్చి7 శుక్రవారం రీరిలీజ్ చేస్తున్నాం. అప్పడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. మహేష్ గారి అభిమానులు, వెంకటేష్ గారి అభిమానులు, ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్ కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్ ని ఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్ కి జనాలు వస్తారని రీరిలీజ్ లు ప్రూవ్ చేస్తున్నాయి' అన్నారు నిర్మాత దిల్ రాజు. విక్టరీ వెంకటేష్, సూపర్ స్టార్ మహేష్ బాబు క్లాసిక్ బ్లాక్ బస్టర్ 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మాత దిల్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం 2013లో విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమాని మార్చి 7న గ్రాండ్‌గా రీరిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్‌రాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ.. సంక్రాంతి వస్తున్నాం తర్వాత ప్రేక్షకులని కలవడం ఆనందంగా వుంది. మార్చి7 శుక్రవారం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీరిలీజ్ చేస్తున్నాం. తొలిప్రేమ డిస్ట్రిబ్యూషన్ చేసినప్పుడు ఐదేళ్ళు సినిమా రైట్స్ మా వద్ద ఉండేవి. మాకు ఎప్పుడు డబ్బులు తక్కువ వున్నా సినిమాని రీరిలీజ్ పెడితే ఆ సినిమా ద్వారా మనీ వచ్చేవి. అవన్నీ మిరాకిల్స్ డేస్. అలాగే ఇప్పుడు కూడా రీరిలీజ్ పెడితే ఆడియన్స్ చాలా ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీ రీరిలీజ్‌కి సంబధించి అప్పడే పది థియేటర్లు ఫుల్ అయిపోయాయి. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఆల్రెడీ ఓటీటీలో వుంది. జనం చుసేశారు. అయినప్పటికీ మళ్ళీ థియేటర్స్‌కి వస్తున్నారంటే.. మంచి కంటెంట్ మళ్ళీ చూద్దామని వస్తున్నారు. మహేష్ గారి అభిమానులు, వెంకటేష్ గారి అభిమానులు థియేటర్‌కి వచ్చి మళ్ళీ బ్రదర్స్ మధ్య వుండే మూమెంట్స్‌ని మళ్ళీఎంజాయ్ చేద్దామని ఇన్ని థియేటర్స్ ఫుల్ చేశారంటే చాలా హ్యాపీగా వుంది. మంచి సినిమాలు తీస్తే థియేటర్స్‌కి జనాలు వస్తారని రీరిలీజ్‌లు ప్రూవ్ చేస్తున్నాయి అన్నారు.

# స్పిరిట్ నెక్స్‌ట్ లెవల్ మ్యాడ్‌నెస్

బాహుబలి ప్రభాస్ లాంటి హీరోని యానిమల్ డైరెక్టర్ సందీప్ వంగ డైరెక్ట్ చేస్తే ఎలా ఉంటుంది. స్పిరిట్ తో అది నెరవేరబోతుంది. మామూలుగానే ప్రభాస్ మాస్ కటౌట్ కి జస్ట్ అలా చూస్తేనే బాక్సాఫీస్ షేక్ అవుతుంది. అలాంటి ప్రభాస్ తో స్పిరిట్ అంటూ ఒక పవర్ ఫుల్ సినిమా చేస్తున్నాడని తెలుస్తుంది. అందరు దర్శకులు ఒకలా ఉంటే తను డిఫరెంట్ అంటూ కేవలం మూడంటే మూడో సినిమాలతో తన సత్తా చాటాడు. ముఖ్యంగా హీరో క్యారెక్టరైజేషన్ లో తోపు అనిపించేశాడు ఈ డైరెక్టర్. అర్జున్ రెడ్డి ఒకలా.. యానిమల్ ని మరోలా రెండు సినిమాల్లో నెక్స్‌ట్ లెవెల్ మాస్ యాటిట్యూడ్‌తో వారెవా అనిపించేశాడు. ప్రభాస్‌తో సందీప్ వంగ ఒక పవర్ ఫుల్ పోలీస్ కథతో వస్తున్నాడని తెలుస్తుంది. ఇప్పటివరకు చూసిన పోలీస్ సినిమాలు ఒకలా ఉంటే స్పిరిట్ సినిమా దానికి మించి ఉంటుందట. ఇక సందీప్ సినిమాలో బ్లడ్ బాత్ గురించి తెలిసిందే. సినిమాలో కొన్ని సీన్స్ అయితే ఇండియన్ స్క్రీన్ మీద నెవర్ బిఫోర్ అనిపించేలా ఉంటాయని తెలుస్తుంది. సందీప్ వంగ మ్యాడ్ నెస్ ఎలా ఉంటుందో మరోసారి చూపించేలా ప్రభాస్ స్పిరిట్ ని రూపొందించబోతున్నారని తెలుస్తుంది. ప్రభాస్ కూడా ఈ సినిమాకు కావాల్సిన విధంగా తన మేకోవర్ కి సిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది. ప్రభాస్ ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు చేస్తున్నాడు. ఈ ఇయర్ సెకండ్ హాఫ్ లో స్పిరిట్ ని సెట్స్ మీదకు తీసుకెళ్తాడని తెలుస్తుంది. స్పిరిట్ సినిమా 2027 రిలీజ్ ప్లానింగ్‌తో ఉన్నారట. సో ప్రభాస్ సందీప్ సినీ లవర్స్ కి ఒక దుమ్ము దులిపేసే మాస్ బొమ్మని అందించబోతున్నారని తెలుస్తుంది. సందీప్ వంగ సినిమా స్క్రిప్ట్ వర్క్ నుంచే ఒక టైప్ ఆఫ్ అట్మాస్పియర్ సిద్ధమవుతుంది. స్పిరిట్‌కి సంబందించి కూడా అదే తరహా స్క్రిప్ట్ ఇంకా స్క్రీన్ ప్లేని రెడీ చేస్తున్నాడట. ప్రభాస్ కూడా స్క్రిప్ట్ చూసే సినిమా సూపర్ ఎగ్జైటెడ్‌గా ఉంటుందని భావిస్తున్నాడట.

# రామ్ చరణ్ 16 కోసం శివ రాజ్‌కుమార్ లుక్ టెస్ట్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సంచలన దర్శకుడు బుచ్చి బాబు కలిసి ఆర్.సి. 16ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. ఇక కరుణడ చక్రవర్తి శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటించనున్నారు. ఇటీవలే చిత్రబృందం శివన్న లుక్ టెస్ట్‌ని పూర్తి చేసింది. ఇక త్వరలోనే శివన్న షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ ఉండే శివ రాజ్ కుమార్ ఈ చిత్రంలో ఓ కీలక పాత్రలో కనిపించబోతోన్నారు. ఆర్.సి. 16 షూటంగ్ గత ఏడాది ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత నవంబర్‌లో మైసూర్‌లో ఫస్ట్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. ఇక ఈ మధ్యే టీం హైదరాబాద్‌లో కీలక షెడ్యూల్‌ను ఫినిష్ చేసింది. ఈ చిత్రంలో జగపతి బాబు, బాలీవుడ్ నటుడు మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజికల్ కంపోజర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమా కోసం సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కెమెరామెన్‌గా పని చేస్తున్నారు.

# "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ రిలీజ్



విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "సంతాన ప్రాప్తిరస్తు". ఈ సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. అల్లు శిరీష్ హీరోగా "ఏబీసీడీ" సినిమా, రాజ్ తరుణ్ తో "అహ నా పెళ్లంట" అనే వెబ్ సిరీస్ రూపొందించిన దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వెంకటాద్రి ఎక్స్ ప్రెస్, ఎక్స్ ప్రెస్ రాజా, ఏక్ మినీ కథ లాంటి చిత్రాలకు స్క్రీన్ ప్లే అందించిన రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా టీజర్ ను స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా రిలీజ్ చేశారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ చూసి సందీప్ రెడ్డి వంగా హిలేరియస్‌గా ఎంజాయ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం సందీప్ రెడ్డిని ఎంటర్ టైన్ చేసింది. "సంతాన ప్రాప్తి రస్తు" సినిమా టీజర్ చూసిన సందీప్‌రెడ్డి వంగా మాట్లాడుతూ - టీజర్ ప్రామిసింగ్ గా ఉంది, "సంతాన ప్రాప్తిరస్తు" మంచి ఎంటర్ టైనింగ్ మూవీలా అనిపిస్తోంది. అన్ని సీన్స్ నవ్వించాయి. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు. "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా టీజర్ ఎలా ఉందో చూస్తే - సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా పనిచేసే హీరో విక్రాంత్ మీద వర్క్ ప్రెజర్ ఎక్కువే ఉంటుంది. సాఫ్ట్ వేర్ ఫీల్డ్ లో యూత్ లైఫ్ కు విక్రాంత్ ఒక ఎగ్జాంపుల్‌గా కనిపిస్తాడు.

# సైకో థ్రిల్లర్ గా "ఆర్టిస్ట్" ఆకట్టుకుంటుంది

సంతోష్ కల్వచెర్ల, క్రిషేక పటేల్ జంటగా నటిస్తున్న సినిమా "ఆర్టిస్ట్". ఈ సినిమాను ఎస్ జేకే ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్నారు. రతన్ రిషి దర్శకత్వం వహిస్తున్నారు. "ఆర్టిస్ట్" మూవీ ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రతన్ రిషి మాట్లాడుతూ - "ఆర్టిస్ట్" మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ. ఇందులో సస్పెన్స్, భయం, కామెడీ, రొమాన్స్ వంటి అన్ని అంశాలుంటాయి.



ఒక ఎమోషన్ మీద కథ వెళ్తుంటుంది. సినిమా చివరి 20 నిమిషాలు హై ఉంటుంది. చివరకు ఒక మంచి ఫీల్ తో ప్రేక్షకులు థియేటర్స్ నుంచి బయటకు వెళ్తారు. కథలోని ఎమోషన్ కు తగినట్లే సురేష్ బొబ్బిలి ఒక కొత్త బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చేశారు. ట్రైలర్ లో వయలెన్స్ ఎక్కువగా ఉందని మీకు అనిపించవచ్చు. మూవీలో ఇంత వయలెన్స్ లేదని మా టీమ్ అన్నారు. సైకో థ్రిల్లర్స్ అంటే హత్య జరిగిన తర్వాత కిల్లర్ ఎవరనేది వెతుక్కుంటూ కథ సాగుతుంది. కానీ మా మూవీలో విలన్ ఎవరో చెప్పే మిమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేశాం. కథ మీద అంత నమ్మకంతో సినిమా చేశా. నాకు ప్యాషనేట్ టీమ్ దొరికారు. హీరో హీరోయిన్స్ ప్రొడ్యూసర్ దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ మూవీ కోసం కష్టపడ్డారు. మీరంతా ఈ నెల 21న థియేటర్స్ లో మా "ఆర్టిస్ట్" మూవీ చూస్తారని కోరుకుంటున్నా అన్నారు.

# మా 'పౌరుషం' అందరినీ ఆకట్టుకుంటుంది- దర్శకుడు షెరాజ్ మెహ్దీ

షెరాజ్ మెహ్దీ దర్శకత్వంలో రూపొందిన కొత్త సినిమా "పౌరుషం - ది మ్యాన్‌హుడ్". యు.వి.టి హాలీవుడ్ స్టూడియోస్ (యూఎస్ఏ), శ్రేయ ప్రొడక్షన్స్ బ్యానర్లపై అశోక్ ఖుల్లార్, దేవేంద్ర నేగి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాలో సుమన్ తల్వార్, మేకా రామ కృష్ణ, షెరాజ్, అశోక్ ఖుల్లార్, జ్యోతి రెడ్డి, శైలజ తివారీ, అనంత్, కనిక, జబర్దస్త్ కెవ్వు కార్తీక్, జబర్దస్త్ హీనా, జబర్దస్త్ కట్టప్ప, బాల గంగాధర్, వైజాగ్ షరీఫ్, లక్ష్మి, రవి వర్మ వంటి వారు నటిస్తున్నారు. చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, సంగీతం షెరాజ్ మెహ్దీ అందించారు. డివి ప్రభు ఎడిటర్ గా పనిచేస్తున్నారు. 'పౌరుషం - ది మ్యాన్‌హుడ్' సినిమా మార్చ్ 7న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో నేడు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లోని ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. హీరో, దర్శకుడు, సంగీత దర్శకుడు షెరాజ్ మెహ్దీ మాట్లాడుతూ.. 'ఇది నా మనసులోంచి వచ్చిన కథ. ఈ సినిమాలో సీన్స్, యాక్షన్స్, ఎమోషన్స్ నిద్రలో లేపి అడిగినా చెప్తాను. అంత బాగా తెలుసు. ఇంతకు ముందు 8 సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్ గా చేసాను. ఇది తొమ్మిదో సినిమా. నిర్మాతలు నాకు ఫుల్ సపోర్ట్ ఇచ్చారు. నిర్మాత అశోక్ సర్ కి థ్యాంక్యూ. నేను ఇవ్వాళ సినిమా తీయగలిగాను అంటే అశోక్ సర్ వల్లే. ఇది నేను నా కళ్ళతో చూసిన కథ. ఒకరి వల్ల మంచి వాళ్ళు ఎలా సఫర్ అవుతారు అనే మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది. అలాగే కమర్షియల్ సినిమా కూడా. సినిమాలో రొమాంటిక్, యాక్షన్, ఫ్యామిలీ డ్రామా అన్ని ఉన్నాయి. హీరోయిన్ కనికా చాలా డిసిప్లీన్ అమ్మాయి. చాలా బాగా నటించింది. నటి మధి చిన్న ఏజ్ లోనే స్టార్ స్టేటస్ తెచ్చుకుంది. రవి వర్మ, సుమన్ తల్వార్, జబర్దస్త్ నటీనటులు.. అందరు నటీనటులు ఈ సినిమా కోసం కష్టపడ్డారు. ఈ సినిమా ప్రతి అమ్మాయికి అంకితం. మార్చ్ 8 ఉమెన్స్ డే. ఒక రోజు ముందే ఇది రిలీజవుతుంది. ప్రపంచంలో ఆడవాళ్లు లేకుండా మగవాళ్ళు లేరు. వాళ్ళ సపోర్ట్ తో మనం ముందుకెళ్లాలి అని ఒక బ్యూటిఫుల్ కాన్సెప్ట్ పౌరుషం సినిమా. పౌరుషంగా ఉంటుంది. ఇది అందరూ థియేటర్ కి వెళ్లి చూడాలి' అని అన్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044